తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
# ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | శుక్రవారం-04- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 38 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



## తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు

- తెలంగాణకు నీటి వాటాను కాలరాసిందే మాజీ సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి మహేష్ గౌడ్ కౌంటర్
- తెలంగాణలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శ
- కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసింది..?
- కేసీఆర్, హరీష్‌లపై మహేష్ గౌడ్ ఫైర్

2లో..

# సారూ.. నన్ను పట్టించుకోరూ!




- రోజు 4 కి.మీ. కుంటుతూ స్కూల్‌కు వెళ్తున్న బాలిక
- హాస్టల్ సీటు కోసం సబ్జాన్ ఎదురుచూపు
- చిన్న నాటి నుండే రెండు కాళ్ళు వంకర
- అంగవైకల్యంతో ఆగని పయనం
- ఒక్కనాడు కూడా బడికి డుమ్మా కొట్టని సరస్వతి పుత్రిక

హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కాసింపల్లికి చెందిన ఆరేళ్ల బాలిక సయ్యద్ సబ్జాన్ బి చదువు కోసం పడుతున్న తపన ప్రజల్లో ఉద్వేగాన్ని కలిగిస్తోంది. చిన్ననాటే రెండు కాళ్లు వెనక్కు వంకరగా తిరిగినప్పటికీ, విద్యపై అసామాన్యమైన ఆసక్తితో ప్రతిరోజూ సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం కుంటుకుంటూ నడిచి స్కూల్‌కి వెళ్తోంది.

సబ్జాన్ తల్లిదండ్రులు హుస్సేన్, అంగురాబి. కుటుంబం ఆర్థికంగా బలహీనమైనప్పటికీ, కుమార్తె చదువుకోవాలన్న తపనను ఆపలేదు. ప్రైమరీ విద్యను కమలాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసిన ఆమె, ప్రస్తుతం బాలికల జెడ్పీహెచ్ఎస్‌లో ఆరో తరగతి చదువుతోంది. ఇంటి నుంచి స్కూల్ వరకు 2 కిలోమీటర్లు, తిరుగు ప్రయాణంలో మరో 2 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి. అంతటి దూరాన్ని ఆమె కుంటుతూ నడవడం మానసికంగా, శారీరకంగా నరకయాతనగానే మారింది.

### నాకు హాస్టల్‌లో చోటు కల్పిస్తే ఇంకా బాగా చదువుకుంటా..

చదువు కోసం ఈ చిన్నారి చూపిస్తున్న దీక్ష, పట్టుదల ఆదర్శప్రాయం. ఒక్కరోజు కూడా స్కూల్ మిస్ కాకుండా హాజరవుతుండే ఈ బాలికకు హాస్టల్ సీటు కల్పిస్తే ఆమె భవిష్యత్తు మరింత మెరుగవుతుందని తల్లిదండ్రులు కోరుతున్నారు. "నాకు హాస్టల్‌లో చోటు కల్పిస్తే ఇంకా బాగా చదువుతాను" అంటూ చిన్నారి సబ్జాన్ వినయంగా కోరుతోంది.

సబ్జాన్‌కు హాస్టల్ సీటు కేటాయించి ఆమె విద్యార్థి జీవితానికి భరోసా కలిగించాలని, సమాజం మరియు అధికారులు మానవతా దృష్టితో స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.





# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

- మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించిన సీఎం
- మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించ బోతున్నాం : సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడులు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

మిగతా 2లో..





## ఎవరికీ భయపడేది లేదు

- నాకు ఎలాంటి గ్రూపు రాజకీయాలతో సంబంధం లేదు
- నేను వెనుకబడిన వర్గాల ప్రతినిధిని: కొండా మురళి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉన్నా తనను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. పనిచేసే వారిపైనే రాళ్లు విసురుతారని చెప్పారు. నడిచే ఎద్దునే పొడుస్తారన్నారు. 44 ఏండ్లుగా ఇది కొనసాగుతూనే ఉన్నదని తెలిపారు.

మిగతా 2లో..


## గ్రూప్-1 పిటిషన్లపై కొనసాగుతున్న విచారణ

- టీజీపీఎస్సీ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి
- కోఠి సెంటర్ నుంచి ఎక్కువమంది ఎంపికయ్యారన్న ఆరోపణల ఖండన
- అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి వ్యత్యాసం లేదని స్పష్టీకరణ
- ఉద్యోగం రానివారే అనుమానాలతో పిటిషన్లు వేశారని కోర్టుకు వెల్లడి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్1 పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. గ్రూప్1 ఎంపికల విషయంలో వస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని, అవన్నీ కేవలం అపోహలు మాత్రమేనని ఆయన కోర్టుకు స్పష్టం చేశారు.

మిగతా 2లో..




## హ్యామ్ రోడ్లుకు త్వరలోనే టెండర్లకు పిలుపు



- ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తాం
- హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయి
- ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోంది
- మంత్రి కోమటిరెడ్డి

2లో..



రానున్న మూడు రోజులు

## తెలంగాణకు వర్షసూచన

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక!

3లో..


## రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు



- ఏ రోజు మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ నిలదీయలేదు
- తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాహుల్ మౌనంగా ఉండడం ముమ్మాటికి కుట్రే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. 2014 విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని ఏ రోజు మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ నిలదీయలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.



## మేడిగడ్డకు పోటెత్తిన వరద

### ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 71,900 క్యూసెక్కులు

మహదేవపూర్, (తెలంగాణ ముచ్చట్లు)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్పల్లి గ్రామంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ (లక్ష్మి) బరాజ్‌కు వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షా ల కారణంగా మహారాష్ట్రలోని ప్రాణహిత నది, తెలంగాణలోని గోదావరి నదుల ప్రవాహం పెరుగుతున్నది. బుధవారం బరాజ్ ఇన్ ఫ్లో 31,900 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా, గురువారం ఉదయానికి అది 71,900 క్యూసెక్కులకు చేరింది.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# తెలంగాణ నీటి వాటాను ఏపీకి ధారాదత్తం చేశారు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మాజీ మంత్రి హరీష్‌రావుకి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణకు నీటి వాటాను కాలరాసిందే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు అని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు. ఇవాళ( గురువారం) గాంధీభవన్‌లో మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత లేఖ రాసింది బీఆర్ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లు బీసీలకు కేసీఆర్ చేసింది ఏంటని నిలదీశారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కవిత ఇప్పటిదాకా బీసీల కోసం ఒక్కమాట అయినా మాట్లాడారా అని నిలదీశారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత.. తన ఉనికి కోసమే మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌తో ఆస్తి పంపకాల వాటా కోసమే కవిత తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతోందని విమర్శించారు. కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసిందని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీకి మహేష్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి కోసం బీసీ నాయకుడు దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అనేకమందికి అవకాశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. మైనార్టీలకు త్వరలోనే అవకాశం ఇస్తామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు.

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.
ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలను మార్చుకోలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి వర్గ సహచరులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు చేరుకోనున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఇప్పటికే ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. అందుకోసం.. ఇప్పటికే ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి తదితరులు తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ



కానున్నారు. జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.







# ఎవరికీ భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని, బీసీ కార్డును పట్టుకునే బతుకుతున్నానని వెల్లడిరచారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రూప్ రాజకీయ పరిణామాలపై వివరించారు. తాజా పరిణామాలపై 16 పేజీల లేఖ అందించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మీనాక్షి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'నేను వెనుకబడిన వర్గాల ప్రతినిధిని. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు. నాకు భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. నేను ఎవరికీ భయపడేది లేదు. నాకు ఎలాంటి గ్రూపు రాజకీయాలతో సంబంధం లేదు. వరంగల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ వచ్చేలా చూస్తాం. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కోరాం. పార్టీకి మీ సేవలు అవసరమని మీనాక్షీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తా.' అని మురళి చెప్పారు. తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. తాను నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాని చెప్పారు. తన శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకోవచ్చని, మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదని వెల్లడిరచారు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తమని, ఆమెకు తమ ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదన్నారు. ఆమె రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేమని తెలిపారు.

# హ్యామ్ రోడ్లుకు త్వరలోనే టెండర్లకు పిలుపు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈరోజు (గురువారం) ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడిరచారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.




గత ప్రభుత్వం 42 బ్రిడ్జ్‌లను అప్రూవల్ లేక వదిలేసిందన్నారు. ఆర్ అండ్ బీలో ఎలాంటి వివాదాలు లేకుండా పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని.. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు. మూడున్నరేళ్లలో ఆర్‌అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీ ఆన్ గోయింగ్ పనులకు రూ.300 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ నెలలో గడ్కరీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుస్తామని.. ఆర్‌ఆర్‌ఆర్‌కు అనుమతులు తెచ్చుకుంటామన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కేసీఆర్ ఆర్ అండ్ బీని వదిలేశారని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు,ఈఎన్సీటీ జయ భారతి, సీఈలు మోహన్ నాయక్, లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి పలువురు ఎస్ఈలు, ఈ.ఈ, ఏ.ఈ తదితరులు ఉన్నారు.

# మేడిగడ్డకు పోటెత్తిన వరద

(మొదటి పేజీ తరువాయి)

దీంతో బరాజ్‌లోని మొత్తం 85 గేట్లను ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్‌లో ప్రస్తుత వరద గురువారం ఉదయానికి అది 71,900 క్యూసెక్కులకు చేరింది. దీంతో బరాజ్‌లోని మొత్తం 85 గేట్లను ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్‌లో ప్రస్తుత వరద ప్రవాహం సముద్ర మట్టానికి 89.40 మీటర్ల ఎత్తులో ఉన్నదని అధికారులు వెల్లడిరచారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని తెలిపారు.



లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# గ్రూప్-1 పిటిషన్లపై కొనసాగుతున్న విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా, కోఠిలోని ఒకే పరీక్షా కేంద్రం నుంచి ఎక్కువ మంది అభ్యర్థులు ఎంపికయ్యారంటూ వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండిరచారు. కోఠిలో ఉన్న రెండు కేంద్రాలను కేవలం మహిళా అభ్యర్థుల సౌకర్యం కోసమే కేటాయించామని తెలిపారు. ఆ కేంద్రాల నుంచి దాదాపు 1,500 మంది మెయిన్స్ పరీక్ష రాయగా, ఇతర కేంద్రాల నుంచి అంతకంటే ఎక్కువ సంఖ్యలోనే అభ్యర్థులు ఎంపికయ్యారని వివరించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్యలోనూ ఎటువంటి తేడాలు లేవని నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి పారదర్శకంగా వ్యవహరించామని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపిక కాని కొందరు అభ్యర్థులు నిరాధారమైన అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారని, వారి ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని వాదించారు.




# రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

ఎంత పెరిగినా గొర్రెకు బెత్తడే తోక అన్నట్టు ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ సాధించింది ఏం లేదన్నారు కేటీఆర్. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న రాహుల్.. తెలంగాణ సమస్యలు, ఈ ప్రాంతానికి హక్కుగా రావాల్సిన అంశాల మీద ఏ రోజు కూడా మాట్లాడలేదన్నారు. తెలంగాణకు ద్రోహం చేయడంలో బీజేపీతో రాహుల్ గాంధీ కలిసి పనిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాహుల్ మౌనంగా ఉండడం ముమ్మాటికి కుట్రే అన్నారు కేటీఆర్.



గోదావరిలో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటాను తన గురువు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి ధారాదత్తం చేస్తుంటే ఆపకుండా రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 2014 పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుపై నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఇప్పటి వరకు రాహుల్ గాంధీ ప్రశ్నించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కాళేశ్వరం లేదా పాలుమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి కేంద్రాన్ని రాహుల్ ఎందుకు నిలదీయడం లేదో చెప్పాలన్నారు. విభజన చట్టంలో ఉన్న ఐటి ఇన్వెస్టిమెంట్ రీజియన్‌ను 2015లోనే మోడీ ప్రభుత్వం రద్దు చేస్తే రాహుల్ గాంధీ మాట మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికారన్నారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక అయిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో కూడా రాహుల్ వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఇక బొగ్గు బ్లాక్‌లను కేటాయించకుండా తెలంగాణ కొంగు బంగారం సింగరేణి అస్థిత్వాన్నే మాయం చేయాలనుకున్న మోడీ ప్రభుత్వ కుట్రలపై రాహుల్ గాంధీ ఏ రోజు కూడా లోక్‌సభలో మాట్లాడలేదన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అమలుచేయలేక రేవంత్ రెడ్డి చతికిలపడితే రాహుల్ తప్పించుకు తిరుగుతున్నారని కేటీఆర్ విమర్శించారు. హామీల అమలుకు తనదే గ్యారంటీ అని గప్పాలు కొట్టిన రాహుల్, ఇప్పుడు తెలంగాణకు రాకుండా ముఖం చాటేశారన్నారు.





# బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**ఎంపీ కడియం కావ్య**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

బీమారం 55వ డివిజన్‌లో ఎంపీ నిధుల ద్వారా రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్‌కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ - సంకల్పం గట్టిగా ఉంటే ఏ పని అయినా సాధ్యమవుతుందనే ఉదాహరణ ఈ కమ్యూనిటీ హాల్ అని పేర్కొన్నారు.
ఈ భవనం జర్నలిస్టు నాయకపు సుభాష్ జ్ఞాపకార్థంగా నిర్మించనున్నట్టు తెలిపారు. సుభాష్ కృషి వల్లే ఈ కార్యం ప్రారంభమైనదని, ఆయన ఇప్పుడు మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. మరో రెండు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలని సూచించారు. ప్రజలందరికీ ఉపయోగపడేలా సుభాష్ జ్ఞాపకార్థంగా ఈ హాల్ నిలవాలని అభిప్రాయపడ్డారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఆత్మస్థైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఇటీవలి కాలంలో పలువురు జర్నలిస్టులు ఆకాల మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. మీడియా సోదరులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత, వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ఉధృతి అంచనాలను సమర్ధవంతంగా అందించాలి....

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వరద ఉధృతి అంచనాలను సమర్ధవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.
భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెడ్తారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్ధం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇరిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

- **తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.
కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.
ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యాతండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.
కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.
కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.
గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు.
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.
గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.
గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.
ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ .... నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు.
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.... శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న మూడు రోజులు తెలంగాణకు వర్షసూచన

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

రుతుపవన ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. గురువారం నుంచి రానున్న మూడు రోజుల పాటు ఈ వర్షాలు కొనసాగనున్నట్టు అధికారులు వెల్లడిరచారు. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, నిజామాబాద్, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ వర్షాలకు ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది. రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు పడేప్పుడు చెట్ల కింద నిల్చోవద్దని అధికారులు సూచిస్తున్నారు. అదే విధంగా భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మాన్‌సూన్ సీజన్ కావడంతో.. భారీ వర్షాలు, వరదలు ఇతర ప్రకృతి వైపరీత్యాల వచ్చినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టేందుకు డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలను రాష్ట్ర వ్యాప్తంగా మోహరించారు. ఎవరైనా అపాయంలో ఉంటే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నాగరాజు మృతి సిపిఐ కి తీరని లోటు

- **సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సీపిఐ నాయకులు ఆవుల నాగరాజు మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి పేర్కొన్నారు.వందనం గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఆవుల నాగరాజు బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర సమితితో సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి వందనం చేరుకొని నాగరాజు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈసందర్భంగా జమ్ముల మాట్లాడుతూ నాగరాజు వందనం గ్రామంలో పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషిచేశాడని బ్రతికినంత కాలం నిబద్ధత గల కమ్యునిస్టుగా బ్రతికాడన్నారు. పార్టీ పిలుపిచ్చిన ప్రతి కార్యక్రమంలో నాగరాజు ముందుండే వారని గుర్తు చేసుకున్నారు. నాగరాజు కుటుంబానికి పార్టీ ఎల్లవేళా అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల కౌన్సిల్ సభ్యులు గోగుల ఆది, బొ మల్లేశ్వరరావు, అమర్లపుడి వెంకన్న సిపిఐ గ్రామ నాయకులు ఆవుల మంగయ్య తదితరులు ఉన్నారు.





# అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది...!

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్లతో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# జపాన్‌లో వరుస భూకంపాలు

- జపాన్‌లోని టొకారా దీవుల్లో ఆగని భూప్రకంపనలు
- రెండు వారాల వ్యవధిలో 900 సార్లు కంపించిన భూమి
- గంటకు సగటున మూడుసార్లు ప్రకంపనల నమోదు
- బుధవారం 5.5 తీవ్రతతో మరో భారీ భూకంపం
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు



జపాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. టొకారా దీవుల సమూహంలో గత రెండు వారాలుగా భూమి నిరంతరం కంపిస్తూనే ఉంది. జూన్ 21 నుంచి ఇప్పటివరకు అక్కడ ఏకంగా 900 సార్లు భూప్రకంపనలు నమోదవడంతో తీవ్ర ఆందోళన కలుగుతోంది. సగటున గంటకు మూడుసార్లకు పైగా భూమి కంపిస్తుండటంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు.

బుధవారం కూడా ఇదే ప్రాంతంలో 5.5 తీవ్రతతో మరో భారీ భూకంపం సంభవించింది. దీంతో అధికారులు వెంటనే సునామీ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కాసేపటికే వాటిని ఉపసంహరించుకున్నారు. ఈ వరుస పరిణామాలతో అప్రమత్తమైన యంత్రాంగం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జపాన్ వాతావరణ సంస్థ అధికారి అయాటకా ఎబిటా ఈ వివరాలను ధృవీకరించారు. జూన్ 23న ఒక్కరోజే అత్యధికంగా 183 సార్లు ప్రకంపనలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. "నిరంతరం భూమి కదులుతున్నట్లే అనిపిస్తోంది, ఏం జరుగుతుందోనని భయంగా ఉంది" అని ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. టొకార దీవుల్లో జనాభా తక్కువగా ఉండటం ఒక్కటే ఊరటనిచ్చే అంశం. ఇక్కడ మొత్తం 12 దీవులు ఉండగా, ఏడిరటిలో మాత్రమే సుమారు 700 మంది ప్రజలు నివసిస్తున్నారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్'పై ఉండటంతో జపాన్‌లో భూకంపాలు సర్వసాధారణం. ఇక్కడ ఏటా దాదాపు 1,500 ప్రకంపనలు నమోదవుతాయి. ఈ నేపథ్యంలో, సమీప భవిష్యత్తులో ఒక భారీ భూకంపాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జపాన్ ప్రభుత్వం ఇటీవలే దేశ ప్రజలను హెచ్చరించింది.

# ఆర్ఆర్‌బీ ఎన్‌టీపీసీ రాత పరీక్షల షెడ్యూల్




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు) : గత కొద్ది నెలలుగా ఇండియన్ రైల్వే వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా గత ఏడాది రైల్వే ఎన్‌టీపీసీ నాన్‌టెక్నికల్ పాపులర్ కేటగిరీ అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కూడా గతేడాదే ముగిసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 11,558 నాన్‌టెక్నికల్ కేటగిరీ పోస్టులను భర్తీ చేయనుంది. ఇందులో గ్రాడ్యుయేట్ స్థాయికి 8,113 ఉద్యోగాలు, అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి 3,445 ఉద్యోగాలు ఉన్నాయి. ఇందులో గ్రాడ్యుయేట్ స్థాయి పోస్టులకు స్టేజ్ 1 ఆన్‌లైన్ రాత పరీక్షలు జూన్ నెలలో ముగిశాయి. ఇక అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులకు రాత పరీక్ష తేదీలను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) తాజాగా విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. ఆన్‌లైన్ ఆధారిత రాత పరీక్షలు ఆగస్టు 7వ తేదీ నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా పలు పరీక్ష తేదీల్లో జరగనున్నాయి. దాదాపు నెల రోజుల పాటు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు 10 రోజులు ముందుగా సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లను బోర్డు విడుదల చేస్తుంది. ఆ తర్వాత పరీక్షలకు 4 రోజులు ముందుగా అడ్మిట్ కార్డులను జారీ చేయనుంది. పరీక్ష రోజున ఆయా కేంద్రాల్లో అభ్యర్థులకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ వెరిఫికేషన్ తప్పనిసరిగా ఉంటుంది. అందువల్ల హాల్ టికెట్ ప్రింట్‌ఔట్‌తోపాటు ఒరిజినల్ ఆధార్ కార్డును పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లవల్సి ఉంటుంది.



# ఎగిరేందుకు మొరాయిస్తున్న ఖరీదైన యుద్ధ విమానం

- కేరళలో సాంకేతిక లోపంతో నిలిచిపోయిన బ్రిటన్ ఎఫ్-35బి జెట్
- విఫలమైన మరమ్మతు ప్రయత్నాలు.. 40 మంది నిపుణులు వచ్చినా ఫలితం శూన్యం

ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన, ఖరీదైన యుద్ధ విమానం... బ్రిటన్ రాయల్ నేవీ అమ్ములపొదిలో పదునైన అస్త్రం... అలాంటి ఎఫ్35బి లైట్నింగ్ ఫైటర్ జెట్ ఒకటి కేరళలో మొరాయించింది. చిన్నపాటి సాంకేతిక లోపంతో మొదలైన సమస్య, నెల రోజులు గడిచినా పరిష్కారం కాకపోవడంతో, చివరికి విమానాన్ని విడిభాగాలుగా విడదీసి స్వదేశానికి తరలించడమే ఏకైక మార్గమని బ్రిటిష్ అధికారులు నిర్ణయించారు. తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో నెల రోజులుగా నిలిచిపోయిన ఈ ఐదో తరం ఫైటర్ జెట్ ఉదంతం, ఇప్పుడు అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత నెలలో బ్రిటిష్ నౌకాదళానికి చెందిన విమానవాహక నౌక 'హెచ్ఎంఎస్ క్వీన్ ఎలిజబెత్' హిందూ మహాసముద్రంలో విన్యాసాలు నిర్వహించింది. ఆ సమయంలో దానిపై నుంచి గాల్లోకి లేచిన ఒక ఎఫ్35బి విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్ అప్రమత్తమై, అత్యవసరంగా సమీపంలోని తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. తొలుత ఇది చిన్న సమస్యేనని భావించారు.

**`విఫలమైన మరమ్మతు యత్నాలు**

విమానం ల్యాండ్ అయిన వెంటనే రంగంలోకి దిగిన నిపుణులు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినా సాధ్యపడలేదు. దీంతో విమానాన్ని తయారు చేసిన లాక్‌హీడ్ మార్టిన్ కంపెనీకి చెందిన సుమారు 40 మంది నిపుణులతో కూడిన బృందం ప్రత్యేకంగా బ్రిటన్ నుంచి కేరళకు చేరుకుంది. రోజుల తరబడి శ్రమించినా, కీలకమైన విడిభాగాలు అందుబాటులో లేకపోవడం, సమస్య ఊహించినదానికంటే సంక్లిష్టంగా ఉండటంతో వారు కూడా చేతులెత్తేశారు. ఇక్కడి వాతావరణంలో, పరిమిత వనరులతో మరమ్మతులు చేయడం అసాధ్యమని తేల్చిచెప్పారు. నిపుణుల నివేదికతో, విమానాన్ని ఎయిర్‌లిఫ్ట్ చేయాలని బ్రిటన్ రాయల్ నేవీ నిర్ణయించింది. ఇందుకోసం భారీ రవాణా విమానమైన ఆంటోనోవ్ లేదా సి17 గ్లోబ్‌మాస్టర్‌ను ఉపయోగించే అవకాశం ఉంది. ఈ భారీ ఆపరేషన్ కోసం, ఎఫ్35బి రెక్కలు, ఇంజిన్, కాక్‌పిట్ వంటి ప్రధాన భాగాలను అత్యంత జాగ్రత్తగా విడదీసి, ప్రత్యేక కంటైనర్లలో ప్యాక్ చేసి తరలించేందుకు భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు.

# పురస్కారాన్ని 140 కోట్ల భారతీయులకు అంకితమిచ్చిన ప్రధాని

- మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో పర్యటిస్తున్న భారత ప్రధాని
- ఇరు దేశాల సంబంధాలు సమగ్ర భాగస్వామ్య స్థాయికి పెంపు



భారత ప్రధాని నరేంద్ర మోదీ తన విదేశీ పర్యటనలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఆయన విశిష్ఠ రాజనీతిజ్ఞతకు, ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన నాయకత్వానికి గుర్తింపుగా పశ్చిమ ఆఫ్రికా దేశమైన ఘనా తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం 'ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా'తో సత్కరించింది. ఘనా రాజధాని అక్రలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ ద్రమాని మహామ స్వయంగా ఈ అవార్డును ప్రధాని మోదీకి అందజేశారు. ఈ గౌరవం పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని తాను 140 కోట్ల మంది భారతీయుల తరఫున స్వీకరిస్తున్నానని తెలిపారు. భారత యువత ఆకాంక్షలకు, దేశ సాంస్కృతిక వైవిధ్యానికి, అలాగే భారత్‌ఘనా మధ్య ఉన్న చారిత్రక బంధానికి ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రత్యేక గౌరవం అందించినందుకు ఘనా ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "ఘనా అత్యున్నత పురస్కారం అందుకోవడం గౌరవంగా ఉంది. ఇది భారత్‌ఘనా మధ్య ఉన్న బలమైన, చిరకాల సంబంధాలకు నిదర్శనం" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రధాని మోదీకి ఈ పురస్కారం లభించడంపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందించింది. గ్లోబల్ సౌత్ దేశాల వాణిని బలోపేతం చేయడానికి మోదీ చేస్తున్న నిరంతర కృషికి లభించిన గుర్తింపు ఇదని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఘనాతో మన స్నేహానికి, సహకారానికి ఇది నిదర్శనమని ఆయన 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఈ పురస్కారం ఇరు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లేందుకు తనపై కొత్త బాధ్యతను పెంచిందని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.

ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మొదటగా ఘనా చేరుకున్నారు. గత మూడు దశాబ్దాల కాలంలో ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు మహామ మధ్య విస్తృత స్థాయి చర్చలు జరిగాయి. అనంతరం ఇరు దేశాలు తమ సంబంధాలను 'సమగ్ర భాగస్వామ్య' స్థాయికి పెంచుకుంటున్నట్లు ప్రకటించాయి. తన చారిత్రక పర్యటన భారత్‌ఘనా సంబంధాలకు కొత్త ఊపు నిస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కొవిడ్ టీకాలు సురక్షితమైనవి

దేశంలో పలు చోట్ల చోటుచేసుకున్న గుండెపోటు, ఇతర హృద్రోగ సంబంధ మరణాలకు కొవిడ్ వ్యాక్సినే కారణమంటూ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై కొవిషీల్డ్ తయారీ సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తాజాగా స్పందించింది. టీకా, గుండె సంబంధిత మరణాల మధ్య ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత వైద్య పరిశోధనా మండలి, ఎయిమ్స్ సంయుక్తంగా చేపట్టిన అధ్యయనాన్ని ఉటంకిస్తూ.. 'టీకాలు సురక్షితమైనవి, శాస్త్రీయంగా ధృవీకరించబడ్డాయి' అని స్పష్టం చేసింది. దేశంలో పలు చోట్ల చోటుచేసుకున్న గుండెపోటు, ఇతర హృద్రోగ సంబంధ మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్‌కు ఎలాంటి సంబంధం లేదని కేంద్రం బుధవారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కర్ణాటకలోని హసన్ జిల్లాలో నెల రోజుల వ్యవధిలో 20 మంది గుండె సంబంధ సమస్యలతో మరణించడానికి కొవిడ్ వ్యాక్సినే కారణమంటూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించిన క్రమంలో కేంద్రం వివరణ ఇచ్చింది. ఇటీవల కర్ణాటకలోని హాసన్ జిల్లాలో పలువురు యువకులు హార్ట్ ఎటాక్‌తో మరణించారు. దీనిపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. కొవిడ్ టీకాను వేగంగా పంపిణీ చేయడం వల్లే అది జరుగుతుండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. చెస్ట్‌లో నొప్పి, ఊపిరాడకపోవడం వంటి లక్షణాలుంటే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ఆసుపత్రిలో వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఎం ఆరోపణలతో ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), ఢల్లీఎయిమ్స్ సంయుక్తంగా లోతైన అధ్యయనాన్ని చేపట్టాయి. ఈ పరిశోధనలో భాగంగా కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత మరణించిన పలు కేసులను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా విశ్లేషించారు. వారి ఆరోగ్య నేపథ్యం, వ్యాక్సినేషన్ వివరాలు, ఇతర వైద్య సంబంధిత అంశాలను పరిశీలించారు.



# పాక్ సరిహద్దులో అపాచీ యుద్ధ హెలికాప్టర్లు

- అమెరికా నుండి ఈ నెలలో దిగుమతి కానున్న మూడు హెలికాప్టర్లు
- 2020లోనే ఆరు హెలికాప్టర్ల కొనుగోలుకు అమెరికాతో భారత్ ఒప్పందం

ఆపరేషన్ సిందూర్ అనంతరం సరిహద్దుల్లో రక్షణను మరింత బలోపేతం చేయాలని భారత్ నిర్ణయించింది. అమెరికా తయారీ ఆధునిక యుద్ధ హెలికాప్టర్లు అపాచీ ఈ నెలలో భారత్‌కు చేరనున్నాయి. మొదటి విడతగా ఈ నెలలో మూడు హెలికాప్టర్లు భారత్‌కు రానున్నాయి. మిగిలిన మూడు ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. మొత్తం ఆరు అపాచీల కోసం భారత్ 2020లోనే అమెరికాతో 600 మిలియన్ డాలర్లు (రూ.5 వేల కోట్లు) విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. వాస్తవానికి గత ఏడాది మార్చి నెలలోనే ఈ యుద్ధ హెలికాప్టర్ల డెలివరీ పూర్తి కావాల్సి ఉండగా, పలు లాజిస్టిక్ కారణాల వల్ల ఆలస్యమైంది. అపాచీ యుద్ధ హెలికాప్టర్ల ప్రత్యేకతల విషయానికి వస్తే.. డబుల్ టర్బైన్ ఇంజిన్ ఉన్న ఈ హెలికాప్టర్లు అధిక ఎత్తులో కూడా పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయి. క్షిపణులు, రాకెట్లు, గన్ వంటి శక్తివంతమైన ఆయుధ వ్యవస్థ ఇందులో ఉంటుంది. పగలు, రాత్రి ఆపరేషన్లలో కూడా సమర్థంగా పనిచేయగల సామర్థ్యం దీని సొంతం. రియల్ టైమ్ టార్గెట్ ట్రాకింగ్, హైవిజన్ నైట్ విజన్ టెక్నాలజీ వంటి ఆధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఇది అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు శత్రు వాహనాలు, బంకర్లు, ట్యాంకులు వంటి వాటిని ధ్వంసం చేయగలదు.

# మహిళ పై నకిలీ కొరియర్ బాయ్ అత్యాచారం



ముంబై : ఒక వ్యక్తి కొరియర్ బాయ్ పేరుతో ఒక ఇంటి వద్దకు వెళ్లాడు. ఒంటరిగా ఉన్న మహిళపై ఏదో స్ప్రే చేశాడు. స్పృహకోల్పోయిన ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమెతో సెల్ఫీ తీసుకున్నాడు. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని, మళ్లీ వస్తానంటూ మెసేజ్ ద్వారా ఆ మహిళను బెదిరించాడు. మహారాష్ట్రలోని పూణేలో ఈ సంఘటన జరిగింది. బుధవారం సాయంత్రం 7.30 గంటల సమయంలో ఒక వ్యక్తి కొరియర్ బాయ్ పేరుతో కోంధ్వాలోని ఉన్నత స్థాయి వ్యక్తులు నివసించే హౌసింగ్ సొసైటీలోకి ప్రవేశించాడు. సోదరుడు బయటకు వెళ్లడంతో ఒంటరిగా ఉన్న 22 ఏళ్ల యువతి ఫ్లాట్ వద్దకు వెళ్లి బెల్ నొక్కాడు. కాగా, డోర్ తీసిన మహిళకు ఆమె బ్యాంకు నుంచి కొరియర్ వచ్చిందని ఆ వ్యక్తి తెలిపాడు. సంతకం చేయాలని చెప్పాడు. ఆమె పెన్ అడగ్గా తన వద్ద లేదన్నాడు. దీంతో పెన్ కోసం ఆ యువతి బెడ్‌రూమ్‌లోకి వెళ్లింది. వెంటనే ఇంట్లోకి ప్రవేశించిన ఆ వ్యక్తి మెయిన్ డోర్ లాక్ చేశాడు. ఆ మహిళపై ఏదో స్ప్రే చేశాడు. స్పృహకోల్పోయిన ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమె మొబైల్ ఫోన్‌లో సెల్ఫీ తీసుకున్నాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని, మళ్లీ వస్తానంటూ మెసేజ్ ద్వారా బెదిరించాడు. మరోవైపు బుధవారం రాత్రి 8.30 గంటలకు ఆ మహిళ స్పృహలోకి వచ్చింది. తన మొబైల్‌లో ఆ వ్యక్తితో సెల్ఫీ, బెదిరింపు సందేశాన్ని చూసింది. తనపై అత్యాచారం జరిగినట్లు గ్రహించి కుటుంబ సభ్యులకు చెప్పింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఫ్లాట్‌కు చేరుకున్నారు. ఫోరెన్సిక్ బృందం కూడా అక్కడకు చేరుకుని ఆధారాలు సేకరించింది. కాగా, ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. నిందితుడ్ని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. నిందితుడి అరెస్ట్ కోసం పది పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడిరచారు.

# భారత్‌లో ఐఫోన్ తయారీకి చైనా బ్రేక్?


- భారత్‌లోని ఐఫోన్ ప్లాంట్ల నుంచి చైనా ఉద్యోగులను వెనక్కి పంపుతున్న ఫాక్స్‌కాన్
- ఇప్పటికే 300 మందికి పైగా చైనా సిబ్బంది స్వదేశానికి వెళ్లినట్లు సమాచారం
- తయారీ రంగంలో టెక్నాలజీ, నిపుణుల తరలింపును అడ్డుకునే చైనా వ్యూహంలో భాగమేనని కథనాలు
- స్థానిక కార్మికుల శిక్షణ, ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపే అవకాశం




భారత్‌లో తయారీ రంగాన్ని భారీగా విస్తరించాలని ప్రణాళికలు రచిస్తున్న టెక్ దిగ్గజం యాపిల్‌కు అనూహ్య పరిణామం ఎదురైంది. యాపిల్ కోసం ఐఫోన్లను తయారుచేసే అతిపెద్ద భాగస్వామ్య సంస్థ ఫాక్స్‌కాన్, భారత్‌లోని తన ప్లాంట్ల నుంచి చైనాకు చెందిన ఉద్యోగులను వెనక్కి పంపించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ పరిణామం భారత్‌లో ఐఫోన్ తయారీ భవిష్యత్తుపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం, దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ ఐఫోన్ ప్లాంట్లలో పనిచేస్తున్న చైనా ఉద్యోగులను తిరిగి తమ దేశానికి వెళ్ళిపోవాలని యాజమాన్యం ఆదేశించింది. గత రెండు నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటికే దాదాపు 300 మంది చైనా నిపుణులు భారత్‌ను విడిచి వెళ్లారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కేవలం సహాయక సిబ్బందిలో కొందరు మాత్రమే ఇక్కడ మిగిలి ఉన్నట్లు సమాచారం. అయితే, ఈ నిర్ణయం వెనుక కచ్చితమైన కారణం ఏమిటనేది ఫాక్స్‌కాన్ అధికారికంగా వెల్లడిరచలేదు. కానీ, తమ దేశంలోని కంపెనీలు టెక్నాలజీ, నైపుణ్యం కలిగిన కార్మికులను భారత్, వియత్నాం వంటి దేశాలకు తరలించడాన్ని నిరుత్సాహపరిచేందుకు చైనా ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికాచైనా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తయారీ కంపెనీలు చైనా నుంచి బయటకు తరలిపోకుండా అడ్డుకునే వ్యూహంలో ఇది భాగం కావచ్చని కథనాలు వస్తున్నాయి.

ప్రస్తుతం యాపిల్ ఏటా తయారుచేసే ఐఫోన్లలో సుమారు 15 శాతం (40 మిలియన్ యూనిట్లు) భారత్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. త్వరలో విడుదల కానున్న ఐఫోన్ 17 ఉత్పత్తిని భారత్‌లో భారీగా పెంచాలని యాపిల్ భావిస్తోంది. ఇలాంటి కీలక సమయంలో చైనా నిపుణులు వెనుదిరగడం ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా సిబ్బందిని వెనక్కి పిలవడం వల్ల స్థానిక కార్మికులకు శిక్షణ ఇవ్వడం, తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనా నుంచి బదిలీ చేసే ప్రక్రియ నెమ్మదించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరిగే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. "ఈ నిర్ణయం వల్ల భారత్‌లో ఉత్పత్తి నాణ్యతపై ప్రభావం పడకపోవచ్చు, కానీ అసెంబ్లీ లైన్‌లో సామర్థ్యం కచ్చితంగా తగ్గుతుంది" అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒకరు చెప్పినట్లు నివేదిక పేర్కొంది.

# వీటిని తింటే రక్తహీనత తగ్గుతుంది?



మన బాడీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మనకు అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఖచ్చితంగా చాలా అవసరం. వాటిల్లో ఐరన్ అనేది ఖచ్చితంగా చాలా అవసరం. ఐరన్ మన శరీరానికి చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇంకా అలాగే రక్తం ఎక్కువగా తయారయ్యేలా చేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయం చేస్తుంది. అందువల్ల ఐరన్ ఉండే ఆహారాలను మనం ప్రతి రోజూ ఖచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఐరన్ వేటిలో ఉంటుంది? అని మీరు సందేహపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇప్పుడు చెప్పబోయే ఈ గింజలను ప్రతి రోజూ తింటే చాలు, దాంతో మన శరీరానికి ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. దీని వల్ల పైన తెలిపిన ప్రయోజనాలు మన శరీరానికి కలుగుతాయి. ఇక ఐరన్ అధికంగా ఉండే ఆ గింజలు గురించి ఇప్పుడు మనం పూర్తిగా తెలుసుకుందాం.అవిసె గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే రక్త హీనత సమస్య ఈజీగా మాయం అవుతుంది. దీంతో బాడీకి ఐరన్ లభిస్తుంది. ఇది మనల్ని ఎంతో ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే పొద్దుతిరుగుడు విత్తనాలను కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటి ద్వారా కూడా మనకు ఐరన్ లభిస్తుంది. 1 ఔన్సు పొద్దు తిరుగుడు గింజలను తింటే సుమారుగా 1.4 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తుంది. దీంతోపాటు విటమిన్ ఇ, మెగ్నిషియం, సెలీనియం వంటి ముఖ్యమైన పోషకాలు కూడా లభిస్తాయి.నువ్వులను రోజూ తినడం వల్ల కూడా మనకు ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ నువ్వులను తిన్నా చాలు 1.3 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తుంది. అలాగే క్యాల్షియం, మెగ్నిషియం, కాపర్ కూడా మనకు నువ్వుల ద్వారా లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో సహాయపడతాయి.అలాగే ఐరన్ ఎక్కువగా ఉండే గింజల్లో గుమ్మడికాయ గింజలు కూడా ఒకటి. ఒక ఔన్సు గుమ్మడికాయ విత్తనాలను తింటే 2.5 మిల్లీగ్రాముల ఐరన్ లభిస్తుంది. మనకు రోజుకు కావల్సిన ఐరన్‌లో ఇది 14 శాతంగా ఉంటుంది. అందువల్ల రోజూ ఈ గింజలను తినాలి. దీంతో మనకు మెగ్నిషియం, జింక్, ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా లభిస్తాయి. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కాబట్టి ప్రతి రోజూ గుమ్మడి గింజలను తినాలి.



# హై హీల్స్ ధరించడం.. ఇంత ప్రమాదమా..?

మనలో చాలామంది హై హిల్స్ ధరించడం చాలా స్టైలిష్ గా ఉంటుందని అందాన్ని కూడా పెంచుతుందని భావించి ఎక్కువగా వీటిని వేసుకుంటూ ఉంటారు మహిళలు.. అయితే ఇది చాలా ప్రమాదకరమని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అందుకు కారణం మన శరీరంలో చాలా చోట్ల నొప్పి అనుభవించాల్సి ఉంటుందట.. చాలామంది వైద్యులు హై హీల్స్ వాడకాన్ని తగ్గించాలని మహిళలకు సూచిస్తూ ఉన్నారు.. హై హీల్స్ ధరించడం వల్ల చాలా ఇబ్బందులను కూడా ఎదుర్కొంటారని అందుకు కారణలు కూడా తెలియజేశారు. ముఖ్యంగా హై హీల్స్ ని వేసుకున్నప్పుడు బ్యాలెన్స్ చేయలేరని దీనివల్ల వీపులో వాపు, నొప్పి వస్తుందని తెలియజేస్తున్నారు.. హై హీల్స్ ధరించడం అందంగా కనిపించిన.. ముఖ్యంగా మడమలకు అసౌకర్యాన్ని కలిగిస్తాయని.. పాదాలలో నొప్పిని కూడా కలిగిస్తాయని కాలి మడమ వంపు అరికాలి లేదా కాలివేల మధ్య కూడా చాలా ఇబ్బందులు తలెత్తలా చేస్తాయని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. హై హీల్స్ ధరించడం వల్ల వెన్ను నొప్పి చాలా తీవ్రంగా వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే ఎముకల పైన మోకాళ్ళ పైన చాలా ప్రభావాన్ని సైతం చూపిస్తుందట. ముఖ్యంగా హై హీల్స్ వేసుకోవడం వల్ల మోకాలి కీలు పైన భారీ ఒత్తిడి ఏర్పడుతుందని దీనివల్ల త్వరగా నే మోకాళ్ల నొప్పులకు కూడా దారితీస్తుందని తెలుపుతున్నారు.. అలాగే నడుము, తుంటి చుట్టునొప్పి కలిగేలా చేస్తాయని కీళ్ల నొప్పులు కూడా త్వరగా ఏర్పడతాయని.. అలాగే కండరాలలో నొప్పి కూడా కలుగుతుందని అరికాళ్ళలో మంటలు కూడా కలిగిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.. కొన్ని సందర్భాలలో ఈ ప్రెషర్ కి తలనొప్పి కూడా చాలా ఎక్కువగా వస్తుందని తెలియజేస్తున్నారు.

# మేకపాలు తాగడం వల్ల లాభాలు..

సాధారణంగా మనం ప్రతిరోజు తాగే పాలలో కేవలం గేదె పాలు, ఆవు పాలు మాత్రమే ఎక్కువగా తాగుతూ ఉంటాము.. చాలామంది మేకపాలు తీసుకోవడం కూడా జరుగుతూ ఉంటుంది.అయితే మేక పాలు తాగడం వల్ల కూడా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి గురించి చూద్దాం. మేక పాలు తాగడం వల్ల సులువుగా అవి జీర్ణం అవుతాయి.. ముఖ్యంగా ఇవి ఎన్నో రకాల ప్రోటీన్స్ కలిగి ఉంటాయి.. గేదె పాల కంటే మేక పాలు మరింత శ్రేష్టమైనవిగా చెప్పవచ్చు. మేక పాలల్లో చాలా తక్కువ కొవ్వు పదార్థాలు కలిగి ఉంటాయి. అలాగే ఇందులో చాలా పోషకాలు కూడా కలిగి ఉంటాయి.. మేక పాలలో క్యాల్షియం కూడా చాలా ఎక్కువ మోతాదులోనే లభిస్తుంది. శరీరానికి బలంగా ఉంచడంలో మేకపాలు చాలా కీలకమైన పాత్రలు పోషిస్తాయి. మేక పాలలో విటమిన్స్ పుష్కలంగా ఉండటమే కాకుండా పొటాషియం ,ఫాస్ఫరస్ ఖనిజాలు కూడా లభిస్తాయి.మేక పాలు తాగడం వల్ల శరీరానికి వెంటనే ఇమ్యూనిటీ బూస్ట్ కూడా అందిస్తుంది... ఇందులో విటమిన్ ఏ ఉండడం వల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్ రాకుండా అడ్డుకుంటుంది. తరచూ మేకపాలు తాగడం వల్ల ఇమ్యూనిటీ వ్యవస్థ కూడా చాలా బలపడుతుందట.చర్మం పైన మచ్చలు ఉన్న లేకపోతే రఫ్ గా ఉన్న మేకపాలతో మసాజ్ వంటివి చేస్తే ఇందులో ఉండే ఖనిజాలు చర్మం పైన హైడ్రేటుగా మారి మృదువుగా చేస్తాయి. మేక పాలలో కొవ్వు పదార్థాలు శరీరానికి అవసరమైనవి ఉంటాయి..మేక పాలలో పొటాషియం ఉండడం వల్ల త్వరగా బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ ని అదుపులో ఉంచేలా చేస్తుంది. మేక పాలు తాగడం వల్ల డయేరియా ,మలబద్ధక వంటి సమస్యలకు సైతం చెక్ పెట్టవచ్చు. శరీరానికి అవసరమైన మంచి బ్యాక్టీరియాని కూడా పెంచడానికి మేకపాలు సహాయపడతాయి.. మేక పాలు ఇచ్చేది తక్కువైన లాభాలు మాత్రం మెండుగానే ఉంటాయి.





# ఈ టీ తాగితే ఎంతో ఆరోగ్యంగా ఉంటారు?

మనలో చాలా మందికి టీ తాగనిదే రోజు గడవదు. అయితే సాధారణ టీ హెల్త్ కి అంత మంచిది కాదు. దానికి బదులు కరివేపాకు టీ తాగితే చాలా హెల్తీగా ఉంటారు. అదెలా చేసుకోవాలి?దానివల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ముందుగా మీరు ఒక గిన్నెలో నీరు పోసి మరిగించండి. నీరు మరిగిన తర్వాత, కరివేపాకు ఆకులను వేసి 2 నిమిషాలు ఉడికించాలి. స్టవ్ ఆఫ్ చేసి, టీని 5 నిమిషాలు నానినట్లు ఉంచండి. టీని వడగట్టి, ఒక కప్పులోకి పోయాలి. రుచికి తగినట్లుగా తేనె లేదా నిమ్మరసం కలపండి. వేడిగా లేదా గోరువెచ్చగా తాగండి. ఇందులో ఒక చిన్న ముక్క అల్లం లేదా 23 యాలకులను కూడా వేసి ఉడికించవచ్చు.మీరు టీని మరింత గాఢంగా చేయాలనుకుంటే, మీరు ఎక్కువ కరివేపాకు ఆకులను ఉపయోగించవచ్చు. టీని వడగట్టడానికి, మీరు ఫిల్టర్ లేదా సన్నని గుడ్డను ఉపయోగించవచ్చు.ఈ కరివేపాకు టీని రోజుకు ఒకసారి లేదా రెండుసార్లు తాగవచ్చు.కరివేపాకు టీ ఒక రుచికరమైన , ఆరోగ్యకరమైన పానీయం, ఇది అనేక ప్రయోజనాలను అందిస్తుంది. రక్తం పలుచబడే మందులు వాడే వ్యక్తులు కూడా కరివేపాకు టీని తాగడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి.అలాగే గర్భిణీ స్త్రీలు లేదా పాలిచ్చే మహిళలు కరివేపాకు టీని తాగడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ఈ టీ తాగడం వల్ల జుట్టు రాలకుండా ఉంటుంది. అలాగే ఆరోగ్యంగా , ఒత్తుగా పెరుగుతుంది. దీని వల్ల ఎలాంటి జుట్టు సమస్యలు కలగకుండా ఉంటుంది. కరివేపాకు టీ ఒత్తిడి, ఆందోళనలను కూడా తగ్గిస్తుంది. ఇది ఒక రిలాక్సెంట్‌గా పనిచేస్తుంది. ముఖ్యంగా మహిళలు రుతుస్రావ నొప్పిని తగ్గిస్తుంది. ఇది రుతుస్రావ నొప్పి, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఈ టీతో అధిక బరువు సమస్యకు చెక్ పెట్టవచ్చు. శరీరంలోని కొవ్వును కరిగించడంలో ఎంతో సహాయపడుతుంది. అలాగే ఆహారాని త్వరగా జీర్ణం చేస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. దీని వల్ల చర్మానికి కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తుంది.



# ఉదయం లేవగానే తల నొప్పి వస్తోందా...!

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మారుతున్న జీవనం విధానం కారణంగా ఎన్నో ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రజెంట్ చాలా మంది బిజీ బిజీగా ఉండటంతో సమయానికి ఆహారం తీసుకోకపోవడం, సరిగా నిద్ర లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం వంటి ఎన్నో కారణాల వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి.మార్నింగ్ లేచి హడావుడిగా ఆఫీస్‌కి బయలు దేరతారు. ఆఫీస్ అయిపోయాక మళ్లీ ఇంటికి వచ్చి రాత్రింత ఫోన్ చూస్తు గడుపుతారు. ఇక శరీరానికి కావల్సిన విశ్రాంతి లేక అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఈ క్రమంలో నిద్రలేమి, మానసిక ఒత్తిడి, బద్ధకం, అలసట వంటి ఎన్నో సమస్యలు వస్తాయి. చాలా మంది ఉదయం నిద్ర లేవగానే తల నొప్పితో బాధపడుతూ ఉంటారు. ఉదయం నిద్ర లేవగానే బ్రష్ చేసిన కూడా కొందరికి తల నొప్పి వస్తుంది. మరికొందరికి అయితే మార్నింగ్ లేస్తే ఆ రోజంతా తల నొప్పి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ సమస్య కాస్త అధికంగానే ఉంటుంది అని చెప్పవచ్చు. అయితే ఇలా ఉదయాన్నే తలనొప్పి రావడానికి చాలానే కారణాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమి, డీహైడ్రేషన్, ఒత్తిడి, శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ తగ్గడం, రక్తం తక్కువగా ఉండడం, శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండడం.. ఇలా చాలా కరణలనే చెప్పుకోవచ్చు. ఇక నైట్ అంత పని చేసే వారికి ఉదయం లేవగానే ఈ తలనొప్పి సమస్య ఎక్కువగా వేదిస్తూ ఉంటుంది.






# అతిగా చక్కెర తింటున్నారా..

చక్కెర అంటే ఇష్టపడని వారు ఉండరు. అయితే ఇది లిమిట్‌గా తింటే ఎలాంటి ప్రమాదం ఉండదు కానీ, అతిగా తింటే మాత్రం ముప్పు తప్పదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వైట్ షుగర్ అతిగా తీసుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయంట. అందువలన వైద్యులు వైట్ షుగర్‌కు చాలా దూరంగా ఉండాలని చెప్పుకొస్తుంటారు. కాగా, అతిగా షుగర్ తినడం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. దీని వలన కలిగే ఇబ్బందులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం.అధికంగా వైట్ షుగర్ తీసుకోవడం వలన అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతోందంట. దీని వలన మన మెదడులోని డొపమైన్ విడుదలకు కారణం అవుతోంది. దీంతో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. చక్కెర లివర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుందంట. వైట్ షుగర్ అధికంగా తీసుకోవడం వలన లివర్ ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది అంటున్నారు వైద్యులు. అధిక చక్కెర వలన గుండె జబ్బులు పెరుగుతాయి. ఎక్కువగా షుగర్ తీసుకోవడం వలన రక్తప్రసరణలో ఇన్సులిన్ ప్రభావం చెందుతుంది. ఇది అర్టెరీ బ్లాక్కి దారితీసి, కొన్ని సమయాల్లో గుండె పోటు కూడా రావచ్చును. కొన్నిసార్లు మీ గుండె వేగంగా కొట్టుకున్నట్లు అనిపిస్తుంది. దీనికి అధిక చక్కెర కూడా కారణం కావచ్చు. అందువలన ఈ లక్షణం కనిపిస్తే నెగ్లెట్ చేయొద్దు. అధిక మోతాదులో షుగర్ తినేవారిలో స్కిన్ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. అంటే త్వరగా వృద్ధాప్యం రావడం వంటివి కనిపిస్తాయి. రక్త సరఫరా లో ప్రోటీన్ శాతం కూడా ఎక్కువ అవుతుంది ఇది స్కిన్ కొల్లాజెన్ ఉత్పత్తి పై ప్రభావం చూపుతుంది. ఇది చర్మం రంగులో మార్పు కనిపించేలా చేస్తుంది. ఈ లక్షణం కనిపించినా చక్కెరకు దూరంగా ఉండాలి. వైట్ షుగర్ తినడం వలన త్వరగా బరువు పెరుగుతారు. ఇది అధిక బరువు, కొన్నిసార్లు ఊబకాయానికి కూడా దారి తీయవచ్చును.మీరు బరువు పెరుగుతున్నట్లు అనిపించినా చక్కెరను అధికంగా తీసుకోకూడదు.

# నిద్రలేమితో ఇబ్బంది పడుతున్నారా..

నిద్రలేమి ఏ వ్యక్తికైనా మానసిక క్షోభను కలిగిస్తుంది. అలాగే శారీరక ఆరోగ్యం పై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల, మానసిక స్థితి చికాకుగా మారుతుంది. ఒత్తిడి పెరుగుతుంది. అంతే కాదు తగినంత నిద్ర లేకపోతే ఊబకాయం కూడా పెరగడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా వ్యక్తి అనేక తీవ్రమైన వ్యాధులకు గురవుతారు. కాబట్టి ప్రతి రోజూ తగినంత నిద్ర పొందడం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో, పని, ఫోన్ వినియోగం లేదా పార్టీ మొదలైన వాటి కోసం రాత్రిపూట మేలుకోవడం ఆరోగ్యానికి చాలా హానికరమైన ఆధునిక జీవనశైలి సంస్కృతిగా మారింది. రాత్రి పడుకునేటప్పుడు నిద్రలో తరచుగా ఆటంకాలు ఎదురవుతున్నా లేదా పడుకున్న తర్వాత కూడా నిద్రపోలేకపోతే కొన్ని చిట్కాలను పాటించవచ్చు. మీరు రాత్రిపూట మీ ఫోన్‌ని ఉపయోగించడం అలవాటు చేసుకున్నట్లయితే మీ నిద్ర విధానం చెదిరిపోతుంది. చాలా సార్లు, ఫోన్ ఆన్ చేసిన తర్వాత నిద్రపోరు. ఎందుకంటే స్క్రీన్ నుంచి వెలువడే కాంతి మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. దీని కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. రాత్రి నిద్రించడానికి 1 లేదా 2 గంటల ముందు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌ని దూరంగా ఉంచండి. స్క్రీన్ టైమింగ్ తక్కువగా ఉండేలా ప్రయత్నించండి. నిద్రను ప్రోత్సహించడానికి మీరు ఉదయం అశ్వగంధ టీని త్రాగవచ్చు. రాత్రి చామంతి టీ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ హెర్బల్ టీ మెలటోనిన్ (నిద్రకు అవసరమైన హార్మోన్)ను పెంచడమే కాకుండా ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్‌ను తగ్గిస్తుంది. దీంతో ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నారు. మీరు నిద్రలేమి సమస్యతో ఇబ్బంది పడుతుంటే, ప్రతిరోజూ ఉదయం సూర్య నమస్కారం చేయడం అలవాటు చేసుకోండి. దీనితో మీరు పూర్తిగా ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండగలుగుతారు. అదే సమయంలో ఇది శరీరంలో కార్టిసాల్, మెలటోనిన్ ఉత్పత్తిని సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. దీని కారణంగా మనం నిద్రలేమి సమస్య నుంచి బయటపడవచ్చు. మంచి నిద్ర కోసం, మీరు పడుకునే ముందు బెడ్ పై బలాసనా చేయవచ్చు. ఇది మనస్సును రిలాక్స్ చేయడంలో సహాయపడుతుంది. అంతే కాదు మంచం మీద మాత్రమే శ్వాస తీసుకోండి. ఈ యోగాసనంలో చేతులు, కాళ్ళు పూర్తిగా వదులుగా ఉంటాయి.





తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# విద్యా రంగానికి కొత్త ఏఐ టూల్స్..!




అమెరికాలో జరిగిన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ టెక్నాలజీ ఇన్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ గూగుల్ విద్యా రంగానికి సంబంధించి పెద్ద మొత్తంలో కొత్త ఏఐ టూల్స్‌ని లాంచ్ చేసింది. జెమినీ ఇన్ క్లాస్ రూమ్ పేరుతో కొత్త సిరీస్‌ను పరిచయం చేసింది. ఇందులో 30కిపైగా కొత్త ఏఐ టూల్స్‌ని ఉపాధ్యాయుల కోసం రూపొందించింది. అంతే కాకుండా విద్యార్థుల కోసం జెమిని ఫర్ స్టూడెంట్స్ యాప్‌ను గూగుల్ విడుదల చేసింది. గూగుల్ బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొన్న ప్రకారం.. ఈ ఏఐ టూల్స్ అన్నీ గూగుల్ వర్క్‌స్పేస్ ఫర్ ఎడ్యుకేషన్ యూజర్లకు పూర్తిగా ఉచితంగానే అందుబాటులో ఉంటాయి. గత ఏడాది గూగుల్ క్లాస్ రూమ్‌కి జెమినీ ఫీచర్స్‌ను చేర్చిన తర్వాత ఈ భారీ అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ టూల్స్ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ సహాయంతో పాఠ్య ప్రణాళికలు తయారు చేసుకోవచ్చు. ఆటోమేటిక్ క్విజ్స్, ప్రజెంటేషన్స్, వర్క్‌షీట్‌స్‌ను తయారు చేసుకోవచ్చు. ప్రాజెక్టు ఐడియాలకు బ్రెయిన్ స్టామింగ్ టూల్స్‌ని ఉపయోగించుకునే అవకాశం ఉండడంతో పాటు చదువును ఆటలుగా మార్చే సౌలభ్యం కల్పించింది. నోట్‌బుక్ ఎల్ఎం సహాయంతో ఉపాధ్యాయులు స్టడీ గైడ్స్, ఆడియో ఓవర్ వ్యూలను తయారు చేయగలుగుతారు. జెమినీ ద్వారా ఉపాధ్యాయులు ఏఐ నిపుణులను రూపొందించగలుగుతారు. ఇవి విద్యార్థులకు అదనపు సహాయం అందిస్తాయి. ఉపాధ్యాయులు ఇప్పుడు విద్యార్థుల పురోగతిని మెరుగ్గా ట్రాక్ చేయగలుగుతారు. తొలిసారి సారిగా ఈ ఫీచర్ అమెరికా కే12, స్టేట్ లర్నింగ్ స్టాండర్డ్స్ అందించనున్నది. అనంతరం ఇతర దేశాల ప్రమాణాలను కూడా ఇందులో చేర్చనున్నారు. విద్యా సంస్థలు తమ సొంత లర్నింగ్ స్టాండర్డ్‌స్‌ను కూడా గూగుల్ క్లాస్ రూమ్ క్లాస్‌మేట్ ద్వారా పబ్లిష్ చేయొచ్చు. విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ యాప్ చదువును మరింత సులభతరం చేయడం కోసం రూపొందించింది. ఇందులో 'జెమినీ కాన్వాస్' అనే ఫీచర్ ద్వారా విద్యార్థులు ఏవైనా విషయాలపై వ్యక్తిగత క్విజ్స్ సృష్టించొచ్చు. ఇంటరాక్టివ్ డయాగ్రామ్స్, విజువల్స్ సహాయంతో క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. పిల్లల భద్రత, గోప్యతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు గూగుల్ పేర్కొంది. పిల్లల చాట్స్ ఆధారంగా ఏఐ మోడల్‌ను ట్రెయిన్ చేయదని స్పష్టం చేసింది. అలాగే, చైల్డ్ సేఫ్టీ నిపుణుల సూచనలతో దీన్ని రూపొందించామని చెప్పింది.




## పెరిగిన బంగారం ధర..

అమెరికా సుంకాలపై ఆందోళనల మధ్య ప్రపంచవ్యాప్తంగా భారీగా అమ్మకాల బంగారం ధరలు పెరిగాయి. బుధవారం రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.500 పెరిగి తులానికి రూ.99,170కి చేరుకుంది. వరుసగా రెండురోజుల్లో బంగారం ధర రూ.1,700 పెరిగింది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.450 పెరిగి తులానికి రూ.98,600కి చేరుకుంది. ఇక వెండి ధరలు కిలోకు రూ.1,04,800 పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. నువామా ప్రొఫెషనల్ క్లయింట్స్ గ్రూప్, ఎఫ్ఎక్స్ అండ్ కమోడిటీ హెడ్ అభిలాష్ కోయిక్రా మాట్లాడుతూ.. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం ధరలు సానుకూలంగా మొదలయ్యాయన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ తర్వాత భౌగోళిక రాజకీయ రిస్క్ ప్రీమియం తగ్గడం వల్ల జూన్ నెలలో ఇటీవల గరిష్ట స్థాయికి పడిపోయిందన్నారు. చైనా, టర్కీ నేతృత్వంలో జూన్‌లో కేంద్ర బ్యాంకులు 50 టన్నులకుపైగా బంగారాన్ని కొనుగోలు చేశాయని తెలిపారు. అదే సమయంలో యూరప్‌లో వాణిజ్య ఉద్రిక్తతల మధ్య బంగారం ఈటీఎఫ్‌లలో కొత్త పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలపై ఆందోళన మధ్య డిమాండ్ కారణంగా బంగారం పెరిగిందని ధర పెరిగిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ చెప్పారు. ఇది బంగారం ధరలకు మరింత మద్దతు ఇచ్చిందన్నారు. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ బంగారం ఔన్సుకు స్వల్పంగా 3,342.44 పెరిగింది. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల మధ్య బంగారం స్థిరంగా ఉందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా అన్నారు. అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా ప్రకారం.. పెట్టుబడిదారులు యూఎస్ లేబర్ డేటా కోసం నిరీక్షిస్తున్నారని.. ఏడీపీ ఉపాధి నివేదిక నేడు విడుదల కానున్నది. వ్యవసాయేతర జీతాలు, నిరుద్యోగ రేటు డేటా గురువారం విడుదల కాబోతున్నది. ఈ డేటాతో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చర్యలను సూచించనున్నాయి.



# మన ఫార్మా ఎగుమతులు పెరుగుతున్నాయి...

**రెండు నెలల్లో రూ.42,482 కోట్లు**

అంతర్జాతీయఅనిశ్చితిలోనూ మన ఫార్మా ఎగుమతులు పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌మే నెలల్లో మన దేశంనుంచి 496.17 కోట్ల డాలర్ల (సుమారు రూ.42,482 కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 7.38 శాతం ఎక్కువని భారత ఔషధ ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఫార్మెగ్జిల్) తెలిపింది. తాము తీసుకున్న వ్యూహాత్మక చర్య లు ఇందుకు ఎంతగానో దోహదం చేసినట్టు పేర్కొం ది. ఈ ఏడాది ఏప్రిల్‌మే నెలల్లో మన దేశం నుంచి జరిగిన ఫార్మా ఎగుమతుల్లో ఫార్ములేషన్స్, బయోలాజిక్స్ వాటా 75.74 శాతంబీ బల్క్ డ్రగ్స్, ఇంటర్మీడియట్స్ వాటా 4.4 శాతం వరకు ఉన్నట్టు తెలిపింది. అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్ దేశాలు మన దేశం నుంచి ఔషధాలు దిగుమతి చేసుకోవడంలో అగ్రస్థానంలో ఉన్నాయి.

# రష్యాతో బిజినెస్ చేస్తే భారత్‌పై 500 శాతం ట్యాక్స్ విధిస్తాం..




రష్యాపై అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ భారత్, చైనాలు పట్టించుకోలేదు. రష్యా నుంచి భారీ స్థాయిలో చమురును దిగుమతి చేసుకుంటున్నాయి. దీనిపై ఆమెరికా ఎప్పట్నుంచో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా రిపబ్లిక్ సెనెటర్ లిండ్సే గ్రాహం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత్, చైనాలను హెచ్చరించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాతో వ్యాపార బంధాన్ని కొనసాగిస్తే భారత్, చైనాలపై 500 శాతం సుంకాలను విధిస్తామని అమెరికా హెచ్చరించింది. రష్యాపై ఆమెరికా ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ భారత్, చైనాలు పట్టించుకోలేదు. రష్యా నుంచి భారీ స్థాయిలో చమురును దిగుమతి చేసుకుంటున్నాయి. దీనిపై ఆమెరికా ఎప్పట్నుంచో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా రిపబ్లిక్ సెనెటర్ లిండ్సే గ్రాహం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత్, చైనాలను హెచ్చరించారు. రష్యా నుంచి భారత్, చైనాలు 70 శాతం మేర చమురును దిగుమతి చేసుకుంటున్నాయని, ఆయా దేశాలపై 500 శాతం మేర సుంకాలు విధిస్తామని గ్రాహం పేర్కొన్నారు. యూఎస్ సెనెట్‌లో దీనిపై బిల్లు తీసుకొస్తామని, దీనికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఓకే చెప్పారని వెల్లడిరచారు. ఈ బిల్లు నిజంగానే అమల్లోకి వస్తే భారత్, రష్యాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. మన దేశం నుంచి అమెరికాకు ఔషధ, వస్త్ర ఉత్పత్తులు భారీగా ఎగుమతి అవుతుంటాయి. ఈ బిల్లు గనుక ఆమోదం పొందితే ఆయా రంగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయి. మరోవైపు భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతిపాదించిన డీల్‌ను భారత్ ఇంకా ఆమెదించలేదని, ఒకవేళ ఆమోదిస్తే ఇరు దేశాల ఉత్పత్తులపై చాలా తక్కువ పన్నులు మాత్రమే ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. జులై 9 నాటికి ఈ డీల్‌ను పూర్తి చేయాలని భావిస్తున్నారు.

# అమెజాన్ ప్రైమ్ డే సేల్.. వీటిపై స్పెషల్ ఆఫర్స్..




షాపింగ్ మజా కోసం ఎదురు చూస్తున్నవారికి శుభవార్త వచ్చింది. అమెజాన్ మరోసారి భారీ ఆఫర్లతో సిద్ధమైంది. ఈసారి ప్రైమ్ డే సేల్ జూలై 12 నుంచి జూలై 14 వరకు మూడు రోజులపాటు జరగనుంది. షాపింగ్ ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే అమెజాన్ నుంచి మరో సేల్ వచ్చేసింది. ఈసారి ప్రైమ్ డే సేల్ జులై 12 నుంచి జులై 14 వరకు కొనసాగనుంది. ఇది ప్రధానంగా ప్రైమ్ సభ్యుల కోసం జులై 12 అర్ధరాత్రి 12:00 గంటల నుంచి జులై 14 రాత్రి 11:59 గంటల వరకు జరుగుతుంది. ఈ సేల్‌లో ప్రధానంగా స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, టీవీలు, గృహోపకరణాల సహా పలు వస్తువులపై భారీ డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులు, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులు లేదా ఈఎంఐ ద్వారా చెల్లించే వారికి 10 శాతం అదనపు డిస్కౌంట్ లభిస్తుంది.

స్మార్ట్‌ఫోన్లు, యాక్సెసరీలపై ఆఫర్లు ప్రైమ్ డే సేల్‌లో ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ల నుంచి కొత్త లాంచ్‌లు అందుబాటులో ఉంటాయి. స్మార్ట్‌ఫోన్లు, యాక్సెసరీలపై 40 శాతం వరకు డిస్కౌంట్, 24 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు ఉన్నాయి. దీంతోపాటు రూ. 60,000 వరకు ఎక్స్చేంజ్ ఆఫర్ల డీల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్ ఈ సేల్‌లో ఎలక్ట్రానిక్స్ యాక్సెసరీలు, హెడ్‌ఫోన్‌లపై 80 శాతం వరకు, వేరబుల్స్, కెమెరాలపై 50 శాతం వరకు, ల్యాప్‌టాప్‌లపై 40 శాతం వరకు, ట్యాబ్?లపై 60 శాతం వరకు డిస్కౌంట్లు లభించనున్నాయి.

స్మార్ట్ టీవీలపై డీల్స్ టెలివిజన్లపై 65 శాతం వరకు డిస్కౌంట్, 10 శాతం తక్షణ బ్యాంక్ డిస్కౌంట్, అదనపు కూపన్ ఆఫర్లు, 24 నెలల వరకు నోకాస్ట్ , 3 సంవత్సరాల వరకు ఎక్స్‌టెండెడ్ వారంటీలు, ఎక్స్చేంజ్ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. పాత టీవీని ఎక్స్చేంజ్ చేస్తే రూ. 7,000 వరకు డిస్కౌంట్ పొందవచ్చు.

గృహోపకరణాలపై ఆఫర్లు ప్రముఖ బ్రాండ్ల నుంచి గృహోపకరణాలపై 65 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తుంది. రూ. 17,000 వరకు ఎక్స్చేంజ్ డిస్కౌంట్లు, రూ. 5,000 వరకు అదనపు కూపన్ డిస్కౌంట్లతో ఎనర్జీ ఎఫిషియంట్ రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహోపకరణాలను కొనుగోలు చేయవచ్చు. భారతదేశంలో అమెజాన్ ప్రైమ్ సభ్యత్వం కోసం మూడు ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. వార్షిక ప్రైమ్ సభ్యత్వం (రూ. 1,499): షాపింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలు (ప్రైమ్ వీడియో, అమెజాన్ మ్యూజిక్ వంటివి) అందుబాటులో ఉంటాయి. ప్రైమ్ లైట్ (రూ. 799): పూర్తి షాపింగ్ ప్రయోజనాలతో పాటు పరిమిత ప్రైమ్ వీడియో యాక్సెస్ లభిస్తుంది. ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ (రూ. 399): షాపింగ్, షిప్పింగ్ ప్రయోజనాలు మాత్రమే, డిజిటల్ లేదా ఎంటర్‌టైన్‌మెంట్ సేవలు ఉండవు.

# పుంజుకున్న వైట్ కాలర్ కొలువుల నియామకాలు



గత నెల దేశంలో వైట్ కాలర్ కొలువుల (ఆఫీసుల్లో పనిచేసే ఉద్యోగులు) నియామకాలు పుంజుకున్నా యి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 20 శాతం పెరిగినట్టు ఫౌండిట్ ఇన్‌సైట్స్ ట్రాకర్ తెలిపింది. తన ఆన్‌లైన్ జాబ్ పోర్టల్ 'ఫౌండిట్.ఇన్'లో నమోదైన జాబ్ పోస్టింగ్స్ ఆధారంగా ఫౌండిట్ ఇన్‌సైట్స్ ట్రాకర్ ఈ విషయం తెలిపింది. ఆ నివేదిక ప్రకారం ద్వితీయ శ్రేణి నగరాలు నియామకాల్లో ముందువరుసలో ఉన్నాయి. నియామకాలు కోయంబత్తూరులో 26 శాతం, నాగపూర్, నాసిక్ నగరాల్లో 24 శాతం చొప్పున పెరిగాయి. ఐటీ, బీఎఫఎసఐ, తయారీ, ఎఫ్ఎంసీజీ కంపెనీలు అధిక మొత్తంలో నియామకాలు చేశాయి. లాజిస్టిక్స్, రవాణ, ఇంధన రంగాల్లోనూ 3842 శాతం మేరకు నియామకాలు పెరిగాయి. స్థిరమైన వృద్ధి, చక్కటి మౌలిక సదుపాయాలతో ద్వితీయ శ్రేణి నగరాల్లో కంపెనీల పెట్టుబడులు కూడా పెరుగుతున్నట్టు ఆ నివేదిక తెలిపింది.

# ఎల్ఐసీ పాలసీపై లోన్ తీసుకోవాలంటే ఎలాంటి అర్హతలు ఉండాలి...




మీరు తీసుకున్న బీమా పాలసీ మీకు ఆర్థిక భద్రతను మాత్రమే కాదు, అవసరమైన సమయంలో లోన్ తీసుకునే అవకాశాన్ని కూడా ఇస్తుంది. ఎల్ఐసీ పాలసీ మీద లోన్ ఎలా తీసుకోవాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలో అతిపెద్ద బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వివిధ ఆదాయ వర్గాల వారికి పలు రకాల జీవిత బీమా పథకాలను అందిస్తుంది. ఎల్ఐసీ పాలసీలు బీమా సంరక్షణతో పాటు సంపద వృద్ధికి కూడా ఉపయోగపడతాయి. దీంతోపాటు కొన్ని ఎల్ఐసీ పాలసీలను లోన్ తీసుకోవడానికి కూడా ఉపయోగించుకోవచ్చు. అర్జెంటుగా డబ్బు అవసరమైనప్పుడు మీ ఎల్ఐసీ పాలసీ ద్వారా రుణం పొందవచ్చు. దీనికోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో కూడా అప్లై చేసుకోవచ్చు. అయితే పాలసీపై లోన్ తీసుకోవాలంటే ఎలాంటి అర్హతలు ఉండాలి, ఏం కావాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. లోన్‌కు అర్హత ఏంటి : ఎల్ఐసీలో అన్ని పాలసీల లోన్‌కు అర్హత ఉండదు. కేవలం ఎండోమెంట్ పాలసీలకు మాత్రమే లోన్ తీసుకునే ఛాన్సుంది. ఎండోమెంట్ పాలసీ అనేది బీమా సంరక్షణతో పాటు పొదుపు సౌకర్యాన్ని కలిగి ఉంటుంది. లోన్ పొందాలంటే, మీరు కనీసం మూడు సంవత్సరాల పాటు ప్రీమియం చెల్లించి ఉండాలి. పాలసీ రకం, చెల్లించిన ప్రీమియం మొత్తం, పాలసీ ఎంత కాలం ఉంటుందనే విషయాలను పరిగణలోకి తీసుకుని లోన్ మొత్తం డిసైడ్ చేస్తారు. సాధారణంగా ఎల్ఐసీ సరెండర్ విలువలో 85% నుంచి 90% వరకు లోన్‌గా వస్తుంది. ఉదాహరణకు మీ పాలసీ సరెండర్ విలువ రూ.1,00,000 అయితే, మీరు రూ.85,000 నుంచి రూ.90,000 వరకు లోన్ పొందవచ్చు.

లోన్ తిరిగి చెల్లించే విధానం : ఎల్ఐసీ పాలసీపై లోన్ తిరిగి చెల్లించే విధానం కూడా చాలా సౌలభ్యం ఉంటుంది. పాలసీ మెచ్యూరిటీ వరకు ఎప్పుడైనా లోన్‌ను తిరిగి చెల్లించుకోవచ్చు. ఒకవేళ మీరు లోన్ తిరిగి చెల్లించలేకపోతే, ఎల్ఐసీ మెచ్యూరిటీ లేదా క్లెయిమ్ సెటిల్‌మెంట్ సమయంలో లోన్ మొత్తం, వడ్డీని తగ్గించుకుంటుంది. కానీ లోన్ మొత్తం, వడ్డీ సరెండర్ విలువను మించిపోతే, పాలసీ రద్దయ్యే ఛాన్సుంది. దీనివల్ల బీమా సంరక్షణ కోల్పోయే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం ఎలా..? : ఎల్ఐసీ కస్టమర్ పోర్టల్ లేదా యాప్‌కు వెళ్లండి. మీ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ వివరాలతో లాగిన్ అవ్వండి. ఆన్‌లైన్ లోన్ రిక్వెస్ట్ ఆప్షన్ ఎంచుకోండి. అర్హత ఉన్న పాలసీని సెలక్ట్ చేయండి. లోన్ మొత్తాన్ని నమోదు చేసి, మీ అప్లికేషన్ సమర్పించండి. ఆమోదం పొందిన తర్వాత, మీ లోన్ మొత్తం మీ బ్యాంక్ ఖాతాకు జమ అవుతుంది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక


# తప్పుడు వార్తలు నమ్మకండి



నాపై ప్రచారం జరుగుతున్న అవాస్తవాల్ని నమ్మవద్దని 'శశివదనే' మూవీ హీరోయిన్ కోమలి ప్రసాద్ కోరారు. హిట్ సిరీస్ చిత్రాలతో పాటు ఇటీవల వచ్చిన వెబ్ సిరీస్ టచ్ మీ నాట్ వెబ్ సిరీస్‌లతో మంచి పేరు తెచ్చుకున్న నటి కోమలి ప్రసాద్. తనకు వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి నటిగా ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. అయితే కోమలి హీరోయిన్‌గా మూడు నాలుగేండ్ల క్రితం 'శశివదనే' అనే సినిమా రూపొందింది. ఆ చిత్రం అనేక అవాంతరాలను దాటుకుని ఇప్పుడు థియేటర్లోకి విడుదలకు రెడీ అయింది. కాగా ఈ సమయంలోనే కొమలి సినిమాలకు గుడ్ బై చెప్పింది అని తన గిక్టర్ వీత్తా కంటిన్యూ చేస్తుందని, ఇకపై అక్కడే పర్మినెంట్ కాబోతుదంటూ వార్తలు వైరల్ అయ్యాయి. దీంతో సదరు నటి స్పందిస్తూ ఆ వార్తల్ని ఖండిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది..'అందరికీ నమస్కారం. నేను డాక్టర్ అయ్యానని, నటనకు పూర్తిగా దూరం అయ్యానంటూ అసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని ప్రచురిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు కూడా ఈ రూమర్లను నిజం అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇందులో ఎలాంటి నిజం లేదని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని అనుకుంటున్నాను. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఎంతో కష్టపడి ఇప్పటి వరకు సినిమాల్లో కెరీర్‌ను కొనసాగిస్తూ ఈ స్థాయి వరకు వచ్చాను. ఆ శివుని ఆశీస్సులతో నా కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాను. నాలో, నా శ్రేయోభిలాషులలో అనవసరమైన ఆందోళనలను రేకెత్తించేలా ఈ రూమర్లను ప్రచారం చేస్తున్నారు. ఇలా తప్పుదారి పట్టించే సమాచారం వ్యాప్తి చెందకూడదని నేను కోరుకుంటున్నాను. అందుకే ఈ స్పష్టతనిస్తూ పోస్ట్ వేస్తున్నాను. ఆ విధే నన్ను ఈ మార్గంలోకి తీసుకు వచ్చిందని నేను భావిస్తుంటాను. చివరి శ్వాస వరకు నటిగా నా బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను. ఈ ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న నా శ్రేయోభిలాషులందరికీ, నా కంటే నన్ను ఎక్కువగా నమ్మిన వారందరికీ ధన్యవాదాలు. నేను ప్రస్తుతం నా స్క్రిప్ట్‌లను జాగ్రత్తగా ఎంచుకుంటున్నాను. త్వరలో కొత్త ప్రకటనలతో మీ అందరినీ చాలా గర్వపడేలా చేస్తాను' అని కోమలి ప్రసాద్ అన్నారు.

# శూల వర్కవుట్ అయితే అదే ఆనందం



మ్యాచో స్టార్ గోపీచంద్ ఎన్నో ఏళ్లుగా ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. పట్టువదలని విక్రమార్కుడిలా విజయం కోసం ఇండస్ట్రీపై యుద్ధం చేస్తూనే ఉన్నాడు. మంచి మంచి కథలను ఎంచుకుంటున్నా కూడా ప్రేక్షకులు గోపీచంద్ కు హిట్ ఇవ్వలేకపోతున్నారు. అయినా కూడా ఈ హీరో ఎలాగైనా హిట్ కొట్టాలని స్టార్ డైరెక్టర్లు, బ్యానర్స్ లో వర్క్ చేస్తూనే ఉన్నాడు. ఇక అందులో భాగంగానే గోపీచంద్.. ఈమధ్యనే ఒక కొత్త సినిమాను ప్రకటించాడు. ఘాజీ, ఐబీ71 సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో గోపీచంద్ నటిస్తున్న చిత్రం గోపీచంద్ 33. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఈమధ్యనే పూజా కార్యక్రమాలను జరుపుకుంది. ఇక గోపీచంద్ పుట్టినరోజును పురస్కరించుకొని రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఒక యోధుడిగా గోపీచంద్ ఈ సినిమాలో కనిపించనున్నాడని తెలుస్తోంది. 7వ శతాబ్దంలో జరిగిన సంఘటనల ఆధారంగా గోపీచంద్ 33 తెరకెక్కుతోందని సమాచారం. ఇక తాజాగా ఈ సినిమా గురించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు శూల అనే టైటిల్ ను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. శూల అనే ప్రత్యేకమైంది. అదొక ప్రదేశం పేరు. ఈ కథలో ఆ ప్రదేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉండడంతో, కథకు యాప్ట్ గా ఉంటుందని ఆ టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు సమాచారం. టైటిల్ కూడా కొత్తగా ఉండడంతో ఎక్కువ హైప్ వచ్చే అవకాశం కూడా ఉంది. ఇక త్వరలోనే ఈ టైటిల్ ను మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం. టైటిల్, గోపీచంద్ లుక్ అంతా చాలా బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈసారైనా ఈ సినిమా గోపీచంద్ కు వర్క్ అవుట్ అయితే అదే ఆనందమని అభిమానులు చెప్పకొస్తున్నారు.

# 'ఈ నగరానికి ఏమైంది'లో బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్



'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ గా రాబోతున్న 'ఈఎన్ఈ రిపీట్' చిత్రంతో నందమూరి బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ తీసినవి మూడే చిత్రాలు. 'పెళ్లిచూపులు' కోసం మెగాఫోన్ చేతిలోకి తీసుకున్న తరుణ్ భాస్కర్ మొదటి సినిమాతోనే సక్సెస్ సాధించాడు. ఆ తర్వాత వచ్చిన 'ఈ నగరానికి ఏమైందీ' క్రేజీ ప్రాజెక్టే అయినా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఇక ఈ మధ్య వచ్చిన 'కీడా కోలా' అందరినీ నిరాశ పర్చింది. ఈ నేపథ్యంలో తనకు పేరు తెచ్చిపెట్టిన 'ఈ నగరానికి ఏమైందీ' కి సీక్వెల్ తెరకెక్కించే పనిలో పడ్డాడు తరుణ్ భాస్కర్. విశేషం ఏమంటే... 'ఈ నగరానికి ఏమైంది?' ఫస్ట్ రిలీజ్ కంటే రీరిలీజ్ లో మంచి ఆదరణ పొందింది. మొదట్లో ఆడకపోయినా... ఇది కల్ట్ మూవీస్ జాబితాలోకి చేరిపోయింది. దాంతో దాని సీక్వెల్ తో మరోసారి సక్సెస్ ట్రాక్ లోకి రావాలని తరుణ్ భాస్కర్ భావిస్తున్నాడు. ఇప్పుడీ సినిమా 'ఇఎన్ఈ రిపీట్' అనే టైటిల్ పెట్టారు. ఈ ప్రాజెక్ట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ తో మళ్ళీ అదరగొట్టబోతోందనే హామీని తరుణ్ భాస్కర్ ఇస్తున్నాడు. ఒరిజినల్ స్టార్ కాస్ట్, టెక్నికల్ టీం తో తిరిగి వస్తున్న ఈ సీక్వెల్ నోస్టాల్జియా ఫీలింగ్ ని కలిగిస్తుందని ఆయన చెబుతున్నారు. విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. విశేషం ఏమంటే... డి. సురేశ్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ మూవీలో నందమూరి బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్ ఇవ్వబోతున్నాడని తెలుస్తోంది. సహజంగా కుర్రకారు ఏ సినిమా అయినా థియేటర్లలో 'జై బాలయ్యా' అని అరవడం పరిపాటి అయ్యింది. ఇక బాలయ్య అతిథి పాత్రలో కనిపించే ఈ సినిమా విషయంలో వారెంత గొడవ చేస్తారో మరి.




# అభిమానులం అని చెప్పుకుంటూ అర్ధరాత్రి హంగామా...

అక్కినేని నాగార్జున ఇంటికి అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు చొరబడి హంగామా చేయడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అభిమాని లేనిదే హీరోలు లేరు. ఇది అందరికీ తెల్సిన విషయమే. అయితే ఆ అభిమానం ఎక్కడివరకు ఉండాలి అనేది తెలిసి ఉండాలి. కొంతమంది మితిమీరిన అభిమానం.. సెలబ్రిటీలకు ప్రాణ సంకటంగా మారుతుంది. నిన్నటికి నిన్న హీరో రామ్ బస చేస్తున్న హోటల్ రూమ్ కి వెళ్లి ఇద్దరు తాగిన వ్యక్తులు రామ్ ను భయపెట్టిన విషయం ఇంకా మర్చిపోకముందే.. తాజాగా అక్కినేని నాగార్జున ఇంటికి అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు చొరబడి హంగామా చేయడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అక్కినేని అభిమానులం అని చెప్పుకుంటూ అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు నాగార్జున ఇంట్లో చొరబడినట్లు సమాచారం. వెంటనే వారిని గుర్తించిన అమల.. బయటకు తీసుకొచ్చి మాట్లాడిరది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ వీడియోలో అమల వారిపై సీరియస్ అయ్యింది. నాగార్జున సర్ ను స్టూడియోలో కూడా కలవలేదు. ఇక్కడ ఉన్నారు.. ఇక్కడ ఉన్నారు అంటూ చెప్తూనే వస్తున్నారు. అందుకే ఇక్కడకు వచ్చామని ఒక వ్యక్తి అనగా అమల.. అయితే మీరు ఫ్యాన్స్ కాదు. సినిమాలు ఫ్యాన్స్ కోసమే తీస్తున్నారు. ఆ తరువాత వారు నెత్తిమీద కూర్చుంటే ఎలా.. ? మీరు ఫ్యాన్స్ కాదు.. క్రిమినల్స్ , రౌడీలు. ఫ్యాన్స్ ఇలా చేయరు. దీన్ని వేధించడం అంటారు. లీగల్ గా కేసు కూడా వేయొచ్చు. ఫ్యాన్స్ అనే మాటను మీరు మిస్ యూజ్ చేస్తున్నారు. ఇది తప్పు.. మీ ఇంట్లోకి వచ్చి ఇలా చేస్తే మీకు ఎలా ఉంటుంది.మర్యాదగా వెళ్లిపోండి. ఫ్యాన్స్ అని వేషాలు వేయొద్దు. మీరు ఫ్యాన్స్ కాదు రౌడీలు అంటూ మండిపడిరది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అయితే ఈ వీడియో ఎప్పటిది అనే విషయం తెలియరాలేదు. ఇక ఈ వీడియో చూసిన అక్కినేని ఫ్యాన్స్.. తాము ఇలా చేయమని, నిజంగానే వారు రౌడీలలానే కనిపిస్తున్నారని చెప్పుకొస్తున్నారు. ఇక నెటిజన్స్ శాతం అమలకు సపోర్ట్ చేస్తున్నారు. అలా అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి ఫ్యాన్స్ అని చెప్పడం ఏంటి.. ? వారు ఎంత భయపడి ఉంటారు అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇంట్లో నాగార్జున లేడని తెలుస్తోంది. లేకపోతే ఆయనే వచ్చేవాడిని అంటున్నారు.ఇకపోతే నాగార్జున సినిమాల విషయానికొస్తే కుబేరతో మంచి హిట్ అందుకున్న కింగ్.. తాజాగా కూలీలో మరోసారి కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆగస్టులో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో నాగ్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.








# 'కింగ్‌డమ్' విజయం రాసిపెట్టుంది..!

అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' సినిమా కోసం సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జయాపజయాలకు అతీతమైన విజయ్ దేవరకొండ స్టార్‌డమ్.. మళ్లీరావా, జెర్సీ చిత్రాలతో ఆడియన్స్ మనసుల్ని కొల్లగొట్టిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వ ప్రతిభ.. ఈ రెండే ఈ సినిమా అంచనాలు పెరగడానికి కారణాలు. 'కింగ్‌డమ్' రిలీజ్ డేట్ విషయంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ అభిమానుల్ని ఓ విధంగా ఊరిస్తున్నారనాలి. ఇటీవల తన ఎక్స్(ట్విటర్) ఖాతాలో ఈ సినిమా గురించి ఓ పోస్ట్ పెట్టారాయన. "కింగ్‌డమ్'కు సంబంధించిన ఏ పోస్ట్ పెట్టినా మీ తీపి శాపాలు మాకు వస్తూనే ఉంటాయి. నన్ను నమ్మండి.. మా టీమ్ మీకు అద్భుతమైన అనుభవాన్ని ఇచ్చేందుకు అహరహం శ్రమిస్తున్నది. ఇటీవలే సినిమా చూశాను. మీకు గట్టిగా మాటిస్తున్నా. 'కింగ్‌డమ్' విజయం రాసిపెట్టుంది.. త్వరలో అదిరిపోయే రిలీజ్ డేట్, టీజర్, సాంగ్ అనౌన్స్‌మెంట్లతో కలుద్దాం' అని ఆ పోస్ట్‌లో నాగవంశీ పేర్కొన్నారు. ఈ నెల చివరివారంలోగానీ, వచ్చే నెల తొలివారంలోగానీ ఈ సినిమా విడుదల కావొచ్చని ఫిల్మ్ వర్గాల అంచనా. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో భాగ్యశ్రీబోర్సే కథానాయిక. సితార ఎంటైర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని రూపొందించారు.

# సింపుల్ లుక్‌లో స్రవంతి..



అందాల చిన్నది, బ్యూటీ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా ఈ అమ్మడు లంగావోనీలో అచ్చం పల్లెటూరి అమ్మాయిలా చాలా సింపుల్ లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పాటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.మరీ మీరు కూడా ఈ ఫొటోస్‌పై ఓ లుక్ వేయండి. బుల్లితెర బ్యూటీ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ తన యాంకరింగ్‌తో ఎంతో మంది మదిని దోచుకొని మంచి ఫేమ్ సంపాదించుకుంది. బుల్లితెర బ్యూటీ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ తన యాంకరింగ్‌తో ఎంతో మంది మదిని దోచుకొని మంచి ఫేమ్ సంపాదించుకుంది. చాలా షోల్లో యాంకరింగ్ చేసి ఈ ముద్దుగుమ్మ తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతే కాకుండా ఒక్కో షోకు ఒక్కో విధంగా రెడీ అయి తన అందంతో కుర్రకారు మనసు దోచుకుంది ఈ చిన్నది. చాలా షోల్లో యాంకరింగ్ చేసి ఈ ముద్దుగుమ్మ తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతే కాకుండా ఒక్కో షోకు ఒక్కో విధంగా రెడీ అయి తన అందంతో కుర్రకారు మనసు దోచుకుంది ఈ చిన్నది. తన అందచందాలతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులతో చిట్ చాట్ చేస్తుంటుంది. కొన్ని రోజుల జబర్దస్త్ వేదికపై సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఈ మధ్య ఎక్కువగా సినిమా ఈవెంట్స్ చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఏ సినిమా ఈ వెంట్ చేస్తే ఆ సినిమా గెటప్‌లో కనిపిస్తూ అందరినీ తన వైపుకు ఆకర్షించుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో లంగావోణీలో కనిపించి తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# మూడో వన్డేలో భారత యువ జట్టు గెలుపు

యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ (31 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లతో 86) మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో మూడో వన్డేలో భారత్ అండర్19 జట్టు 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ అండర్19 జట్టుపై గెలిచింది. వర్షం కారణంగా ఆలస్యంగా మొదలైన ఈ మ్యాచ్‌ను 40 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్.. కనిష్క్ చౌహాన్ (3/30) ధాటికి 40 ఓవర్లలో 268/6 స్కోరు చేసింది. కెప్టెన్ థామస్ రే (76 నాటౌట్), ఓపెనర్ డాకిన్స్ (62) అర్ధ సెంచరీలు చేశారు. ఛేదనలో ఓపెనర్ వైభవ్‌కు తోడు విహాన్ (46), కనిష్క్ (43 నాటౌట్) సత్తా చాటడంతో భారత జట్టు 34.3 ఓవర్లలోనే 274/6 స్కోరు చేసి గెలిచింది. దీంతో ఐదు వన్డేల ఈ సిరీసలో భారత్ 21తో ఆధిక్యంలో నిలిచింది. తొలి వన్డేలో భారత్, రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలిచాయి.

# ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ భారత్ తొలి ఇన్నింగ్స్ 310/5

క్లాస్ ఆటతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (216 బంతుల్లో 12 ఫోర్లతో 114 బ్యాటింగ్) వరుసగా రెండో శతకంతో మెరవగా.. యశస్వి జైస్వాల్ (107 బంతుల్లో 13 ఫోర్లతో 87) శుభారంభం అందించడంతో... ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ తొలి రోజును భారత్ మెరుగ్గా ముగించింది. బుధవారం ఆరంభమైన టెస్ట్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లలో 310/5 స్కోరు చేసింది. మొదటి రోజు ఆట చివరకు గిల్‌తోపాటు జడేజా (41 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. కరుణ్ నాయర్ (31) మరోసారి విఫలమయ్యాడు. క్రిస్ వోక్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో భారత్ మూడు మార్పులు చేసింది. బుమ్రాకు విశ్రాంతినివ్వగా.. సాయి సుదర్శన్, శార్దూల్ ఠాకూర్‌పై వేటు వేశారు. వారి స్థానాల్లో వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్‌తోపాటు పేసర్ ఆకాశ్‌దీపకు తుది జట్టులో చోటు దక్కింది. ఇంగ్లండ్ మాజీ ఆటగాడు వేన్ లార్కిన్స్ మృతికి సంతాపంగా నల్లరిబ్బన్లు ధరించారు. చెలరేగిన జైస్వాల్..: ఇంగ్లండ్ బౌలర్లు జైస్వాల్‌ను తీవ్రంగా పరీక్షించినా.. అతడు మాత్రం ఓపిగ్గా క్రీజులో నిలదొక్కుకొనేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో జైస్వాల్‌ను దాదాపుగా వికెట్ల ముందు దొరకబుచ్చుకొన్నాడు. కానీ, రివ్యూలో అంపైర్ కాల్ కావడంతో జైస్వాల్ ఊపిరిపీల్చుకొన్నాడు. కానీ, మరో ఓపెనర్ రాహుల్ (2) దారుణంగా విఫలమయ్యాడు. 26 బంతులాడిన రాహుల్.. వోక్స్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. అనంతరం వన్‌డౌన్‌లో వచ్చిన




కరుణ్ నాయర్.. జైస్వాల్‌కు సహకారం అందించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 80 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. క్రమంగా గేరు మార్చిన జైస్వాల్ బౌండ్రీతో ఫిఫ్టీ మార్క్‌కు చేరుకొన్నాడు. కానీ, లంచ్‌కు ముందు నాయర్‌ను షార్ట్‌పిచ్ బాల్‌తో అవుట్ చేసిన కార్స్.. జట్టుకు కావల్సిన బ్రేక్‌ను అందించాడు. దీంతో తొలి సెషన్‌లో భారత్ 98/2తో నిలిచింది.

దెబ్బకొట్టిన స్టోక్స్..: రెండో సెషన్‌లో కీలక జైస్వాల్‌ను అవుట్ చేసిన ఇంగ్లండ్ దెబ్బకొట్టినా.. గిల్, పంత్ మరిన్ని వికెట్లు చేజార్చకుండా కాచుకొన్నారు. ఆరంభంలో జైస్వాల్, కెప్టెన్ గిల్.. ఇంగ్లండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షించారు. ఎక్కువగా స్ట్రయిక్ రొటేట్ చేస్తూ స్కోరు బోర్డును నడిపించారు. 34వ ఓవర్‌లో ఎల్బీ అప్పీలు నుంచి గిల్ తప్పించుకొన్నాడు. అయితే, మరోసారి బౌలింగ్‌కు దిగిన స్టోక్స్ జట్టుకు కావల్సిన బ్రేక్‌ను అందించాడు. ఆఫ్ స్టంప్‌కు దూరంగా వేసిన షార్ట్‌బాల్‌ను గట్టిగా బాదే ప్రయత్నంలో జైస్వాల్ బ్యాట్ ఎడ్జ్ తీసుకొంది. దీంతో మూడో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ దశలో క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ (25).. బషీర్‌పై విరుచుపడే ప్రయత్నం చేశాడు. కానీ, ఆ తర్వాత కొంత నిగ్రహం చూపించిన పంత్.. గిల్‌తో కలసి ఆచితూచి ఆడుతూ వికెట్లు చేజారకుండా చూడడంతో.. భారత్ 182/3తో టీకి వెళ్లింది.

ఒక్క సెషన్‌లోనే 128/2..: పంత్, నితీశ్ కుమార్ (1)ను వెంట వెంటనే కోల్పోయినా.. గిల్, జడేజా జోరుతో ఒక్క మూడో సెషన్‌లోనే భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ ఒక్క సెషన్‌లోనే ఏకంగా 128 పరుగులు జోడిరచడం విశేషం. తిరిగి వచ్చిన తర్వాత రెండు బౌండ్రీలు బాదిన గిల్ తనదైన శైలిలో హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకోగా.. పంత్ ఫోర్‌తో జట్టు స్కోరును 200 మార్క్ దాటించాడు. కానీ, బషీర్‌పై ఎదురుదాడి చేసే ప్రయత్నంలో పంత్ క్యాచవుట్ కావడంతో.. నాలుగో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నితీశ్‌ను వోక్స్ బౌల్డ్ చేయడంతో 211/5తో భారత్ కష్టాల్లో పడినట్టు కనిపించింది. అనంతరం క్రీజులోకి వచ్చిన జడేజా జాగ్రత్తగా ఆడుతూ గిల్‌కు అండగా నిలిచాడు. ఈ క్రమంలో గిల్ బౌండ్రీతో సెంచరీ మార్క్‌ను అందుకొన్నాడు. అనంతరం బ్యాట్‌కు పనిచెప్పడంతో భారత్ స్కోరు 300 దాటింది. ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత ఓపెనర్‌గా జైస్వాల్ (87). 1974లో సుధీర్ నాయక్ (77) చేసిన స్కోరును జైస్వాల్ అధిగమించాడు. సునీల్ గవాస్కర్ (68), చటేశ్వర్ పుజార (66) మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. కెప్టెన్‌గా ఆడిన తొలి రెండు టెస్టుల్లోనే వరుసగా శతకాలు బాదిన నాలుగో భారత సారథిగా గిల్. విజయ్ హజారే, సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లీ ముందున్నారు.

# శ్రీలంక ఘనవిజయం అసలంక శతకం

బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి వన్డేలో శ్రీలంక 77 పరుగులతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 49.2 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌటైంది. చరిత్ అసలంక సెంచరీ (106) సాధించగా, కుశాల్ మెండిస్ (45) ఫర్వాలేదనిపించాడు. టస్కిన్‌కు 4, తన్జిమ్‌కు 3 వికెట్లు లభించాయి. ఛేదనలో బంగ్లాదేశ్ 35.5 ఓవర్లలో 167 పరుగులకే కుప్పకూలింది. హసరంగకు 4, కమిందు మెండిసకు 3 వికెట్లు దక్కాయి. తన్జిద్ హసన్ 62, జాకెర్ అలీ 51 పరుగులతో రాణించారు. ఈ రెండు జట్ల మధ్య రెండో వన్డే శనివారం జరుగుతుంది.







# ఫుట్‌బాల్ కోచ్ రాజీనామా

భారత ఫుట్‌బాల్ పురుషుల జట్టు చీఫ్ కోచ్ మనోలో మార్క్వెజ్ రాజీనామా చేశాడు. స్పెయిన్‌కు చెందిన 56 ఏళ్ల మార్క్వెజ్ రెండేళ్ల కాంట్రాక్టు కింద గతేడాది జూన్‌లో భారత ప్రధాన కోచ్‌గా నియమితులయ్యాడు. కానీ, జట్టు వరుస ఓటముల దృష్ట్యా అతను మరో ఏడాది పదవీకాలం ఉండగానే తప్పుకొన్నాడు. మార్క్వెజ్ హయాంలో భారత్ ఎనిమిదింటిలో ఒకటే నెగ్గింది.

# వింబుల్డన్‌లో ఊహించని షాక్


వింబుల్డన్‌లో ఊహించని షాక్. ఇటీవలే ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గి సమరోత్సాహంతో ఉన్న మహిళల రెండోసీడ్ కొకొ గాఫ్ అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. ఈ అమెరికా స్టార్‌కు... ఉక్రెయిన్ భామ డయానా యాస్ట్రెమ్‌స్కా రఞలకిచ్చింది. ప్రపంచ 46వ ర్యాంకరైన 25 ఏళ్ల డయానా 76 (73), 61తో ప్రపంచ నెంబర్ 2 గాఫ్‌ను కంగుతినిపించి రెండోరౌండ్‌కు చేరింది. 21 ఏళ్ల గాఫ్.. ఓ గ్రాండ్‌స్లామ్‌లో మొదటి రౌండ్లోనే ఓడడం 2023 తర్వాత ఇదే మొదటిసారి. మరోవైపు టాప్‌సీడ్ సబలెంక 76(74), 64తో మేరీ బౌజ్కోవాపై గెలిచి మూడోరౌండ్ చేరింది. 6వ సీడ్ మాడిసన్ కీస్ 64, 62తో డానిలోవిచ్ నెగ్గింది. చెక్ రిపబ్లిక్ స్టార్ పెట్రా క్విటోవాకు తానాడిన చివరి వింబుల్డన్‌లో నిరాశే ఎదురైంది. తొలిరౌండ్లోనే ఓటమిపాలైంది. గట్టెక్కిన జొకో: పురుషుల సింగిల్స్‌లో 25వ గ్రాండ్‌స్లామ్ వేటలోనున్న సెర్బియా యోధుడు నొవాక్



జొకోవిచ్ తొలిరౌండ్‌ను అధిగమించాడు. ఆరోసీడ్ జొకోవిచ్ 61, 67(79), 62, 62తో ముల్లర్‌పై గెలిచాడు. ఇక ఫ్రెంచ్ ఓపెన్ విజేత, టాప్‌సీడ్ కార్లోస్ అల్కారజ్ 61, 64, 64తో టార్వెట్‌పై అలవోకగా నెగ్గి మూడోరౌండ్లో అడుగుపెట్టాడు. 14వ సీడ్ రుబ్లెవ్ 67(17), 64, 76(75), 63తో హారిసను ఓడిరచగా, స్థానిక ఆటగాడు నోరి 46, 64, 63, 75తో 12వ సీడ్ టియాఫోను రెండోరౌండ్లోనే ఇంటిబాట పట్టించాడు. యుకీ జోడీ బోణీ: భారత డబుల్స్ ఆటగాడు యుకీ భాంబ్రీ శుభారంభం చేశాడు. డబుల్స్ తొలిరౌండ్లో 16వ సీడ్ యుకీ/రాబర్ట్ గాలోవే (అమెరికా) జోడీ 76(8), 64తో రొమైన్ (మొనాకో)/మాన్యుయెల్ (ఫ్రాన్స్)పై విజయం సాధించింది.

# ఆసియా చాంపియన్, తెలుగు అథ్లెట్ జ్యోతికి గాయం

ఆసియా చాంపియన్, తెలుగు అథ్లెట్ యర్రాజి జ్యోతి మోకాలి గాయానికి గురైంది. సాధన చేస్తున్న సమయంలో తన మోకాలికి గాయమైందని జ్యోతి బుధవారం సోషల్ మీడియా ద్వారా తెలిపింది. 100 మీటర్ల హర్డిల్స్‌లో జాతీయ రికార్డు గ్రహీత అయిన 25 ఏళ్ల జ్యోతి.. ప్రస్తుతం ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిపనకు అర్హత సాధించడమే లక్ష్యంగా కఠోరంగా శ్రమిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆమె గాయానికి గురవడం ప్రపంచ చాంపియన్‌షిపలో భారత పతక అవకాశాలకు గండి పడినట్టే. ప్రపంచ టోర్నీ సెప్టెంబరు 13 నుంచి 21 వరకు టోక్యోలో జరగనుంది. జ్యోతి ప్రస్తుత గాయానికి సర్జరీ చేయాల్సిన అవసరముందని భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫఐ) వర్గాలు వెల్లడిరచాయి. ప్రపంచ చాంపియన్‌షిపనకు అర్హత సాధించాలంటే 12.73 సెకన్ల టైమింగ్‌ను జ్యోతి అందుకోవాల్సి ఉంది. అలా కాకుండా ర్యాంకింగ్స్ ప్రకారం నేరుగా టోర్నీలో తలపడాలంటే జ్యోతి.. ప్రస్తుతం తన 12వ ర్యాంక్‌ను క్వాలిఫికేషన్స్‌కు కటాఫ్ తేదీ అయిన ఆగస్టు 24 దాకా కాపాడుకోవాలి.




# ఐసిసి ర్యాంకింగ్స్‌లో రిషబ్ పంత్ 6వ స్థానం

భారత్‌ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. లీడ్స్ టెస్ట్‌లో రెండు సెంచరీలు చేసి, ఐసిసి ర్యాంకింగ్స్‌లో 7వ స్థానం నుండి 6వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ జట్లు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడుతున్నాయి. ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు తరపున ఐదు సెంచరీలు నమోదు అయినప్పటికీ గెలవలేకపోయింది. అయితే, వికెట్ కీపర్‌బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. లీడ్స్ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా



తరపున రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు చేసిన రిషబ్ పంత్, టీమ్‌కు మంచి స్కోర్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 134 పరుగులు చేసిన పంత్, రెండో ఇన్నింగ్స్‌లో 118 పరుగుల సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. పంత్ చేసిన రెండు సెంచరీలు అతన్ని ఐసిసి ర్యాంకింగ్స్‌లో మెరుగుపడేలా చేశాయి. గత వారం ర్యాంకింగ్స్‌లో 7వ స్థానంలో ఉన్న పంత్, ఈ వారం ఒక స్థానం మెరుగుపడి 6వ స్థానాన్ని ఆక్రమించాడు. పంత్ ప్రస్తుతం 801 రేటింగ్ పాయింట్లను కలిగి ఉన్నాడు, ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్. రిషబ్ పంత్ ఆరో స్థానానికి ఎదగడానికి మరో కారణం దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా గాయం కారణంగా దక్షిణాఫ్రికా, జింబాబ్వే మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌కు దూరంగా ఉండటం. బావుమా ర్యాంకింగ్స్‌లో పడిపోయి, పంత్ 7వ స్థానం నుండి 6వ స్థానానికి ఎగబాకాడు.




# ఇంగ్లండ్‌పై భారత మహిళల జట్టు గెలుపు

అమన్‌జోత్ కౌర్ (63 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్ (63) అర్ధ శతకాలు నమోదు చేయడంతో.. ఇంగ్లండ్‌పై భారత మహిళల జట్టు వరుసగా రెండో విజయాన్ని సాధించింది. మంగళవారం రాత్రి జరిగిన రెండో టీ20లో భారత్ 24 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై గెలిచింది. తొలుత భారత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 181 పరుగులు చేసింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (3), స్మృతి మంధాన (13)తోపాటు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (1) విఫలమయ్యారు. అయితే, జెమీమా, అమన్ నాలుగో వికెట్‌కు 93 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొన్నారు. ఛేదనలో ఇంగ్లండ్ ఓవర్లన్నీ ఆడి 157/7 స్కోరు మాత్రమే చేసింది. శ్రీచరణి రెండు వికెట్లు పడగొట్టింది.

భారత్: 20 ఓవర్లలో 181/4 (అమన్‌జోత్ 63 నాటౌట్, జెమీమా 63బీ బెల్ 2/17).

ఇంగ్లండ్: 20 ఓవర్లలో 157/7 (బ్యూమాంట్ 54, ఎకెల్‌స్టోన్ 35బీ శ్రీచరణి 2/28).

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in